నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
14 ఏప్రిల్ 2024
పేజీలు 12
ప్రకాశం బాపట్ల





- మామ గెలుపు కోసం రంగంలోకి కోడలు చందన
- తండ్రి లక్ష్యసాధనలో తనయుడు మాగుంట రాఘవరెడ్డి
- రాఘవరెడ్డి, చందన ప్రచారంతో ఒంగోలు పార్లమెంట్‌లో తిరగబడ్డ రాజకీయం
- ఎంపి అభ్యర్థి మాగుంట కోసం భార్యభర్తల విస్తృత ప్రచారం
- రాఘవరెడ్డి, చందనలను ఇంటి బిడ్డలుగా అక్కున చేర్చుకుంటున్న ప్రజానీకం
- టిడిపి, జనసేన, బిజెపి వర్గీయులకు బలంగా మారిన ప్రచారం
- ఒంగోలు పార్లమెంట్‌లో కదులుతున్న వైకాపా పునాదులు

# మాగుంట గెలుపు కోసం..

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఎప్పుడూ బయటకు రాని వారు ప్రజాదీవెనల కోసం అడుగేశారు.. తండ్రి కోసం తనయుడు రాత్రింబవళ్లు ప్రజా జీవితంలో గడుపుతున్నారు. కుటుంబ పెద్ద విజయకేతనం ఎగురవేయాలని ఎప్పుడు బయటకు రాని కూతురి లాంటి కోడలు జన జీవనంలో కలసి మామ గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి గెలుపు కోసం ఒకవైపు పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆయన అభిమానులు శ్రమిస్తుంటే మరో వైపు కుటుంబ సభ్యులైన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి, కోడలు చందన చేస్తున్న ప్రచారం ఒంగోలు పార్లమెంట్‌లో ప్రజా దీవెనలు, ప్రజలు అక్కున చేర్చుకుంటున్నారు. ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి గెలుపు నల్లేరుపై నడగకగా మారుతుంది. ఏ ప్రాంతానికి వెళ్లిన మాగుంట నాయకత్వానికి ప్రజలు జేజేలు పలుకుతున్నారు. ఒక వైపు మూడు పార్టీలు కార్యకర్తలు, నాయకులు, ప్రజలు మాగుంట గెలుపు కోసం తమ శక్తి వంచన

మిగతా 3లో



# ఐటి అంటే చంద్రబాబు

- జగన్ దృష్టిలో ఇల్లీగల్ టెక్నాలజీ
- ఐ.టి ఉద్యోగులకు గుర్తుకొచ్చే పేరు చంద్రబాబు
- స్వర్ణాంధ్రలో ఐ.టి రంగాన్ని సృష్టించిన చరిత్ర చంద్రబాబుది
- ఐ.టి ప్రొఫెషనల్స్ కార్యక్రమంలో గొట్టిపాటి లక్ష్మి, మాగుంట చందన



దర్శి, మేజర్‌న్యూస్: చంద్రబాబుకి ఐ.టి అంటే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అని జగన్ దృష్టిలో ఇల్లీగల్ టెక్నాలజీ అని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. పి.టి.ఎస్ కల్యాణ మండపంలో శనివారం ఐ.టి ఉద్యోగులతో గొట్టిపాటి లక్ష్మి తో పాటు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డి కోడలు చందన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ఐటీ కోర్ మిత్రులారా... సోదరీ సోదరులారా... ఐటీ అంటే అందరికీ గుర్తొచ్చే మహా వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఐటి విజన్ ఉన్న వ్యక్తి చంద్రబాబు రాష్ట్రంలో ఐటీకి ఊపిరి పోసి, మన దేశంలోనే

మిగతా 3లో

## 30 రోజులు జాగ్రత్తగా ఉండండి

- కావాలనే టిడిపి శ్రేణులపై వైసిపి దాడులు
- ఒంగోలు గెలుపే లక్ష్యంగా కష్టపడండి
- ఒంగోలు టిడిపి, జనసేన డివిజన్ల అధ్యక్షులతో దామచర్ల జనార్ధన్ పిలుపు







# రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే

- మళ్లీ జగన్ వస్తే రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభమే
- తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు
- పర్చూరులో ఎమ్మెల్యే ఏలూరి విస్తృత ప్రచారం
- అడుగడుగునా నీరాజనం
- హారతులిస్తూ వీర తిలకం దిద్దిన మహిళలు
- పూల వర్షం కురిపించిన మహిళలు

పర్చూరు, మేజర్‌న్యూస్: వైసిపి అరాచక పాలనలో విధ్వం సానికి గురైన రాష్ట్రాన్ని కాపాడుకో వాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలుగుదేశం బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే, ప్రజా కూటమి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం పర్చూరు పట్టణంలో ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. తొలుత అద్దంకి నాంచారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలో గత ఐదేళ్లలో జగన్ దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. జగన్ పాలన లో పరిశ్రమలు పక్క దారి పెడితే వ్యవస్థలన్నీ కుప్ప కూలాయన్నారు. రాష్ట్రం అభివృద్ధి మళ్లీ గాడిలో పడాలంటే అపార అనుభవం విజన్ కలిగిన చంద్ర బాబు అధికారంలోకి రావాలన్నా రు. ప్రజా సంక్షేమం రాష్ట్రాన్ని కాపాడు కునేందుకు తెలుగుదేశం జనసేన బిజెపి ప్రజా కూటమి ఆవిర్భవించిం దన్నారు. రాష్ట్రంలో మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే ఆర్థిక సంక్షోభం ఖాయమన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ

మిగతా 3లో

# తెదేపాతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

## మోదేపల్లి గ్రామంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ప్రచారం

అద్దంకి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని మోదేపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పాల్గొని ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి కుట్రలను అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ నేతలకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. జగన్ రెడ్డి పాలనలో సహజ వనరుల దోపిడీకి గురయ్యాయని గ్రామాలు వలస



బాట పట్టాయని

మిగతా 3లో



దొనకొండ మండలం పడమర లక్ష్మీపురం గ్రామం నుంచి వీరపనేని వెంకన్న చౌదరి, వల్లపునేని ఆదినారాయణ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ పెమ్మసాని వెంకటేశ్వర్లు, వల్లపునేని సుబ్బారావు, వెంకటస్వామి, భీమినేని వెంకటేశ్వర్లు అనుచరులు 10 కుటుంబాలు టిడిపి, బిజెపి, జనసే ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మిసమక్షంలో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి నారాయణమ్మ, వై. కే చౌదరి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం




కొల్లూరు,మేజర్‌న్యూస్: కొల్లురు మండలం దోనేపుడి పి.హెచ్.సి పరిధిలోని నిర్వహిస్తున్న104 సేవలు సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కావ్య తేజ తెలిపారు. శనివారం కొట్టిపల్లి లో104 వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో బీపీ ,షుగర్, గర్భిణీ స్త్రీలకు హెచ్ బి,ఆర్ బి ఎస్,బిపి,ఈసీజీ, పలు పరీక్షలు నిర్వహిం చారు. ఇతర వ్యాధులకు సంబంధించి157 మందికి ఉచిత సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ పి హెచ్ ఈ ఓ బుచిబాబు, ఏ ఎన్ ఎమ్ శ్రీలక్ష్మి,ఎం పీ హెచ్ ఓ శివరామ్ ,ఆశా వర్కర్లు ఉమా, శారద,నాగలక్ష్మి, శేష్ కుమారి 104 సిబ్బంది కుటుంబ రెడ్డి, రవి వరప్రసాద్ పాల్గొన్నారు.

## ఉమ్మడి ప్రభుత్వంలో బీసీలకు 50 ఏళ్లకే 4 వేలు పెన్షన్

- రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 50 ఏళ్లకే బిసి వర్గాలకు పెన్షన్ అని రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ వర్గాలు అభివృద్ధి చెందారు అంటే తెలుగుదేశం పార్టీతోనే వృత్తిదారులకు, చేతి పనులు వారికి ఆదరణ పథకం కింద పరికరాలు అందించింది తెలుగుదేశం పార్టీ హయాంలోనే అని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు 50 ఏళ్లకే నెలకు 4000 పెన్షన్ అందిస్తుంది. ఆదరణ పథకం, పెళ్లి కానుకు కింద నవ దంపతులకు లక్ష రూపాయలు, చంద్రన్న బీమా 10 లక్షల, ముగ్గురు పిల్లలు కలిగిన బిసి నాయకులకు ఎన్నికలలో పోటీ చేసే అందుకు వీలు కల్పించడం ఇలా చంద్రబాబు మంచి స్ఫూర్తితో బీసీలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు మంచి ప్రణాళికతో బిసి సబ్ ప్లాన్ అమలు చేస్తారని ఆయన తెలిపారు. కావున బీసీ లందరూ ఏకతాటిపై కొచ్చి జరిగే ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు మట్టికరిపించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన తెలిపారు. సైకిల్ గుర్తుపై ఓటేసి రేపల్లె నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ ను మంచి మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలిపించారు.

## నారయ్యకు బూచేపల్లి ఘన నివాళి



కురిచేడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కురిచేడు గ్రామంలో వాల్మీకి బజారులో బుల్లం నారయ్య 37 సం.లు హఠాత్తుగా గుండెపోటుతో మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న దర్శి వైఎస్ఆర్సిపి ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి శనివారం కురిచేడు వచ్చి మృతదేహాన్ని చూసి పూలదండతో నివాళులర్పించి, మృతునీ కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడు నారయ్య ఇద్దరు పిల్లలు భార్య ఉన్నారు. చిన్న వయసులో మరణించడం అక్కడున్న ప్రజలను కంటతడి పెట్టించింది. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి బుల్లాం నారాయ్య కుటుంబానికి తమ సాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. కురిచేడు మండల వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన జడ్పిటిసి వెంకట్ నాగిరెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ అధ్యక్షులు సైదా మండల సచివాలయాల కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, ఎంపీటీసీ మృతుడి పెదనాన్న బుల్లం వెంకట నరసయ్య, కె.వి.రమణారెడ్డి, మండల వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# అధినేతను కలిసిన నియోజకవర్గ టీడీపీ నాయకులు









రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలో నిర్వహించిన ప్రజాగళం సభ అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో రాత్రి బస చేశారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు స్థానిక శాసనసభ్యులు అనగాని సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో పూల గుచ్ఛాలను అందజేసి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత నాయకులకు పలు సూచనలు చేశారు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా అనగాని సత్యప్రసాద్ విజయం సాధించడం దాదాపు ఖరారు అయినట్లేనని అత్యధిక మెజార్టీ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదేవిధంగా బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి విద్యావంతులు మాజీ ఐపీఎస్ అధికారి కృష్ణ ప్రసాద్ ను కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో జగన్ రెడ్డి చేస్తున్న మోసాలను దౌర్జన్యాలను మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలపాలని సూచించారు. అదే క్రమంలో పార్టీ అధికారంలోకి రాగానే పార్టీ కోసం కష్టపడిన ఏ నాయకుడిని కార్యకర్తలను విస్మరించేది ఉండదని అందరికీ సముచిత స్థానం కల్పించి వారి ఆర్థిక రాజకీయ భవిష్యత్తుకు గ్యారెంటీ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరు గ్రామాలలో పట్టణాలలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులను కార్యకర్తలను కలుపుకొని విస్తృతంగా పర్యటించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందించబోతున్న సంక్షేమ పథకాలను క్షుణ్ణంగా వివరించాలని కోరారు.

## ఇంటర్ ఒకేషనల్ ఫలితాలలో విజ్ఞాన్ కాలేజ్ ప్రభంజనం



రేపల్లె, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ ఫలితాలలో విజ్ఞాన్ ఓకేషల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపల్ సాజిద్ పాషా తెలిపారు.శనివారం కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు గత 16 సంవత్సరాలుగా అనేక సార్లు రాష్ట్ర స్థాయి లోను జిల్లా స్థాయి లోను ఉత్తమ ఫలితాలు సాదించామని చెప్పారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకటించిన ఫలితాలలో మొదటి సంవత్సరం మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ విభాగంలో గూడూరు హారిక 500 మార్కులకు 481 మార్కులు సాధించి జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించారని చెప్పారు. 462 మార్కులతో టి అనూష జిల్లా ద్వితీయ స్థానం సాధించిందని చెప్పారు. ఎం పి హెచ్ డబ్ల్యు ఫిమేల్ నర్సింగ్ విభాగంలో జి పావని లక్ష్మి 476 మార్కులు సాధించి జిల్లాలో స్థానం సాధించారని చెప్పారు. ఇ .పద్మ 440 మార్కులతో టౌన్ సెకండ్ సాధించారని చెప్పారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ విభాగంలో బి అనిల్ కుమార్ 1000 మార్కులకు 922 మార్కులు తో సాధించి టౌన్ ఫస్ట్ గా నిలిచారని నర్సింగ్ విభాగములో 922 మార్కులతో బి సమీరా టౌన్ ఫస్ట్ సాధించిందని చెప్పారు. 907 మార్కులతో జి భవ్య టౌన్ ద్వితీయ స్థానం సాధించగా, సిహెచ్ గాయత్రి 905 మార్కులతో టౌన్ తృతీయ స్థానం సాధించారని చెప్పారు. ఈ మేరకు కళాశాల సిబ్బందికి విద్యార్థులకు తండ్రులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రిజ్వాన, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హేమశ్రీ చదువు బాధ్యతల్ని తాను చూసుకుంటానని చంద్రబాబు హామీ



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లెలో ప్రజాగళం పర్యటనకు వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబును అమర్నాథ్ గౌడ్ కుటుంబ సభ్యులు శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలిశారు. గతేడాది తన అక్కను వేధించిన వైసీపీ సానుభూతిపరుడు వెంకటేశ్వరరెడ్డిని ప్రశ్నించినందుకు అమర్నాథ్ గౌడ్ అనే పదవ తరగతి విధ్యార్థిపై పెట్రోల్ పోసి హత్య చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో అమర్నాథ్ గౌడ్ కుటుంబానికి టీడీపీ అండగానిలిచి పోరాడిందని. బాధిత కటుంబానికి నాడే పార్టీ తరపున చంద్రబాబు రూ.10 లక్షలు ఆర్థిక సాయం అందించారు. హేమశ్రీ ఎన్టీఆర్ మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. ప్రజాగళం కార్యక్రమానికి రేపల్లె విచ్చేసిన చంద్రబాబును కుటుంబ సభ్యలతో కలిసి హేమశ్రీ కలిసింది. ఈ సందర్భంగా వారి యోగక్షేమాలను చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. హేమశ్రీ ఉన్నత చదువులకు చంద్రబాబు హామీ ఇచ్చారు. తాను పోలీస్ అవ్వాలనుకుంటున్నాని హేమశ్రీ చెప్పగా నువ్వు కష్టపడి చదవు అన్ని విధాగాలుగా అండగా ఉంటానని చంద్రబాబు భరోసా ఇచ్చారు. వీరితోపాటు స్థానిక శాసనసభ్యులు అనగాని సత్య ప్రసాద్ పాల్గొన్నారు.

## నేడు తెనాలిలో జరుగనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తెనాలి పట్టణంలో ఆదివారం జరగనున్న ఎన్నికల ప్రచారంలో,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరవుతు అనురాధ తెలిపారు.శనివారం భట్టిప్రోలు వచ్చిన ఆమె విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేయుచున్న జనసేన, బిజెపి,తెలుగుదేశం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్,పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ల విజయం కోరుతూ తెనాలిలో ఆదివారం జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని అనురాధ కోరారు.ఆమె మాట్లాడుతూ తెనాలి పట్టణంలో మార్కెట్ సెంటర్ లో సాయంత్రం గం 4 లకు జరిగే ఎన్నికల బహిరంగ సభలో జనసేన నేత పవన్ కళ్యాణ్ పాల్గొంటారని ఆమె తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కుడా పవన్ కళ్యా ఓణ్ పాల్గొంటారని ఆమె పేర్కొన్నారు.ఈ బహిరంగ సభకు తెనాలి,వేమూరు అసెంబ్లీ పరిధిలోని జనసేన,బిజెపి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో విచ్చేసి సభను జయప్రదం చేయాలని ఆమె కోరారు.సమావేశంలో మండల జనసేన నాయకులు యర్రంశెట్టి శ్రీనివాసరావు, గోపి,శ్రీనివాసులు, రవీంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.

## మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే వరికూటి అశోక్



కొల్లూరు(వేమూరు) మేజర్‌న్యూస్: చావలి గ్రామంలో వేమూరు వైఎస్ఆర్ సీపీ ఇం ఓఛార్జి వర్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్ బాబు కు శనివారం గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. చావలి గ్రామంలో ఇంటింటికీ తిరిగి తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందయా లేదా అని అడిగి తెలుసుకు న్నారు. రాని వారికి తమ ప్రభుత్వం మరల అధికారం లో కి రాగానే అందజేస్తామని హామీ ఇచ్చిన అశోక్ బాబు. ఈ కార్యక్రమంలో వేమూరు మండల వైఎస్ఆర్ సీపీ నాయకులు,స్థానిక గ్రామ వైఎస్ఆర్ సీపీ నాయ కులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన కౌన్సిలర్లు



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణానికి చెందిన కౌన్సిలర్లు తులసి దుర్గాప్రసాద్, డొక్కు వెంకట నాగ శ్వేత, పట్టణంలో తెలు ఓగుదేశం పార్టీ అధినేత నిర్వహించిన ప్రజా గళం కార్యక్రమంలో వైసీపీని వీడి స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. నారా చంద్రబాబు నాయుడు పార్టీ కండు వాలు కప్పి పార్టీలోకి సాదర ంగా ఆహ్వా నించారు. ఈ సందర్భం గా వీరికి మన ప్రభుత్వం రాగానే సముచిత స్థానఓం కల్పి స్తామని అధినేత హామీ ఇచ్చారు.



# రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే

**మొదటి పేజీ తరువాయి**
స్వర్ణయగం వస్తుందన్నారు. ప్రజలకు ఎలాంటి కష్టాలు లేకుండా రామ రాజ్యం పాలన సాధ్యమవు తుంద న్నారు. పర్చూరులో అడు గడుగున జననీరాజనం



పర్చూరు నగరంలో ఎమ్మెల్యే ఏలూరికి ప్రజలు అడుగడుగున నీరాజనం పలికారు. ఆప్యాయంగా పలకరిస్తూ తన హయాంలో చేసిన అభివృద్ధి వివరిస్తూ... రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రార్థించారు. మహిళలు చిన్నారులు పెద్ద ఎత్తున సాంబన్న వెంట అడుగుల అడుగేస్తూ ముందుకు సాగారు. అవ్వ తాతలు ఏలూరిని ఆశీర్వదించారు. మహిళా సోదరీమణులు ఏలూరికి ఎదురేగి పూ వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. పూలదండలు వేస్తూ వేరే తిలకం దిద్దుతూ హారతులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ఇంటింటికి వెళ్తూ ఓటు అభ్యర్థిస్తూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు అందించనున్న సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ... రాష్ట్ర భవిష్యత్తుకు తెలుగుదేశాన్ని బలపరచాలని కోరారు. పర్చూరు బొమ్మల సెంటర్లో హెూటల్లో టీకాచి ప్రజలకు అందించారు. కొబ్బరి బోండాలు కొట్టి వృద్ధులకు అందించారు. పర్చూరు పట్టణంలో ఎమ్మెల్యే ఏలూరికి ప్రజలు



బ్రహ్మరథం పట్టి ఆశీర్వదించారు.

**చెరుకూరులో ఎమ్మెల్యే ఏలూరి వినూత్న ప్రచారం**

పర్చూరు మండలం చెరుకూరులో ఎమ్మెల్యే, ప్రజా కూటమి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రధాన కూడలిలో వ్యాపారస్తులు, స్థానిక ప్రజలను ఓటు అభ్యర్థిస్తూ ముందుకు సాగారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. వ్యాపారులపై జగన్ ప్రభుత్వ వేధింపులు, ప్రభుత్వం విధిస్తున్న టాక్సులు విధిస్తున్న తీరును వివరించారు. రాష్ట్రంలో ప్రజా కూటమి అధికారంలోకి రావాలని ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుతున్నారన్నారు. ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు ఆలోచించి కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే ఏలూరి వినూత్న రీతిలో ప్రచారం నిర్వహిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. చెరుకూరు సెంటర్లోని హెూటల్లో ప్రజలందరితో కలిసి టిఫిన్ చేశారు.

# తెదేపాతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**మొదటి పేజీ తరువాయి**



అన్నారు. నాడు రాష్ట్రం విడి పోయి 16వేల కోట్ల రూపా యల లోటు బడ్జెట్లో ఉన్నప్ప టికీ చంద్రబాబు నాయుడు బస్సులో ఉండి పాలన చేస్తూ రాష్ట్రాన్ని సంక్షేమ, అభివృద్ధి రెండు కళ్ళులా పాలన చేస్తూ ముందుకు నడిపించారని అన్నారు. రైతు రుణమాఫీ, పంట బీమా పథకం, అసంఘటిత కార్మికులకు చంద్రన్న భీమా, ఆర్థిక ఇబ్బందుల వలన అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి, ఆడబిడ్డలకు తల్లిదండ్రులు సంతోషంగా పెళ్లి చేయాలనే సంకల్పంతో చంద్రన్న పెళ్లి కానుక, దుల్హన్ పథకం, వెనుకబడిన తరగతుల వారికి సబ్సిడీపై రుణాలు మంజూరు, నిరుద్యోగ యువతకు యువ నేస్తం వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. దేశంలో సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తిగా నాడు బిజెపి ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన గొప్ప రాజకీయ నేత చంద్రబాబు నాయుడు అని అలాంటి వ్యక్తిని ఇలా ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమో ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన విషయం అన్నారు. జగన్ రెడ్డి విద్యుత్ చార్జీల పేరుతో ప్రజల రక్తాన్ని జలగల పిలుస్తున్న జగన్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ హామీ అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నాటినుండి విద్యుత్ రంగాన్ని సర్వ నాశనం చేశారని వినియోగదారుల మీద రకరకాల పేర్లతో ప్రజల రక్తాన్ని జలగల పిలుస్తూ జగన్ రెడ్డి చరిత్రలో నిలిచారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ ఛార్జీలను ఒక్క రూపాయి కూడా పెంచలేదని అలాంటిది జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటికీ తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగాయి అన్నారు.

# మాగుంట గెలుపు కోసం..

**మొదటి పేజీ తరువాయి** లేకుండా కష్టపడుతుంటే వారి కష్టానికి మాగుంట శ్రీనివాసులరెడ్డి కుటుంబసభ్యులైన కుమారుడు రాఘవరెడ్డి, కోడలు చందనల ప్రచారం తోడవడంతో మాగుంట శ్రీనివాసులరెడ్డికి ప్రజల్లో విస్తృత మద్దతు లభిస్తుంది.

## రాఘవరెడ్డి, చందనల ప్రచారానికి విశేష స్పందన

మాగుంట శ్రీనివాసులురెడ్డి విజయం కోసం కుమారుడు రాఘవరెడ్డి, కోడలు చందనలు చేస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుంది. ఎప్పుడు బయటకు రాకుండా కేవలం కుటుంబ బాధ్యతలతో ఓ సగటు గృహిణిగా ఉన్న చందన తొలిసారిగా మామ గెలుపు కోసం ప్రత్యక్షంగా రాజకీయంగా బయటకు రావడంతో ఆమె వెంట మహిళలు తరలుతున్నారు. చందన నిర్వహించే ప్రతి కార్యక్రమంలో మహిళా లోకం జై కొడుతూ ఆమెకు బాసటగా నిలస్తుంది. ఇదే సమయంలో రాజకీయాల్లో ఎప్పుడు చొరవచూపని మాగుంట రాఘవరెడ్డి సైతం తండ్రి ఆశయసాధన లక్ష్యంగా ఆయన గెలుపు కోసం జనం బాట పట్టడంతో ప్రజలు రాఘవరెడ్డి ప్రచారానికి భారీగా పట్టం కడుతున్నారు. తొలిసారిగా రాఘవరెడ్డి, చందనలు తమ కుటుంబ పెద్ద గెలవాలని ప్రజా క్షేత్రంలో అడుగులు వేయడంతో ఒంగోలు, కొండపి, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, యర్రగొండపాలెం,దర్శి నియోజకవర్గాలలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. తమ బిడ్డలు తమ ఇంటికి వచ్చారనే అనురాగం, ఆప్యాయతతో రాఘవరెడ్డి, చందనలను అక్కున చేర్చుకొని మీకు మేము తోడుగా ఉంటామని భరోసా ఇస్తున్నారు. భార్యభర్తలైన రాఘవరెడ్డి, చందనల విస్తృత ప్రచారంతో ఒంగోలు పార్లమెంట్లో రాజకీయం పూర్తిగా మారిపోయి అధికార పార్టీకి చెమటలు పడుతున్నాయని ప్రజలు అంటున్నారు.



# ఐటి అంటే చంద్రబాబు

**మొదటి పేజీ తరువాయి** కాదు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో ఎందరో ఐటీ ఉద్యోగులను పరిచయం చేసిన అపర మేధావి అని చెప్పారు.అందుకే ఐటీ ఉద్యోగులుఅనగానే ఎవరికైనా చంద్రబాబు నాయుడు ముందు గుర్తొస్తారని వివరించారు. 1997 మార్చి నెలలో సాఫ్ట్ వేర్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుల్లో ఒకరైన బిల్ గేట్స్ దేశానికొచ్చిన సందర్భంగా చంద్రబాబు నాయుడు ఆయన అపాయింట్మెంట్ తీసుకుని ఐటి రంగంలో తన విజన్ గురించి చెప్పారు. ఒక రాజకీయ నాయకుడికి ఇలాంటి విజన్, ఐటీ, సాంకేతిక రంగాల మీద శ్రద్ధ, అవగాహన ఉండటం బిల్ గేట్స్ ను ఆశ్చర్యపరచిందని వెల్లడించారు. మళ్లీ 1999 జనవరి 26 విజన్ 2020 పేరిట ఒక డాక్యుమెంట్ను విడుదల చేసారని, 2020 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ దూసుకెళ్లిందని తెలియజేశారు.

ఇప్పుడు నేను మీకొక ఉదాహరణ చెబుతా నేను మన దర్శి పట్టణంలో ప్రచారం చేస్తున్నప్పుడు ఒక చెల్లిని పలకరించాను. ఏం చేస్తున్నావ్ అమ్మ అని అడిగాను. అక్కా నేను అమెరికాలో సాఫ్ట్వేర్ ఇంజనీర్గా పనిచేస్తున్నాను. నా ప్యాకేజీ నెలకు 10 లక్షలు అని గర్వంగా చెప్పింది. ఒక సామాన్య వ్యవసాయ కుటుంబానికి చెందిన ఒక ఆడబిడ్డ ఇలా చెప్పడంతో ఆనందం వేసిందన్నారు. అందుకే తెలుగుదేశం రావాలి చంద్రబాబు గెలవాలి అని చెప్పారు. మన అంతిమ లక్ష్యం సైకో పోవాలి...బాబు రావాలి...ఇదే మనం మనకు జాబు నిచ్చిన బాబు పై చూపే నిజమైన కృతజ్ఞతలు అని గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ కడియాల లలిత్ సాగర్, అశోక్ కోళ్ల, వెంకట్ జిల్లెల ముడి ఐ. టి ఉద్యోగులు పాల్గొన్నారు.

# మీకు అండగా వాసన్న ఉంటాడు

## – 21వ డివిజన్లో బాలినేని విస్తృత పర్యటన



ఒంగోలు, మేజర్న్యూస్: నగరంలోని 21వ డివిజన్లో మాజీ మంత్రి, ఒంగోలు సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్లోని నాయకులు కార్యకర్తలు వాసన్నా అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వాసన్నా ప్రతి గడపకు తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసుకుంటూ ఇప్పుడు వాడికి డివిజన్లో జరిగిన అభివృద్ధి పనులు గురించి వివరిస్తూ జరగవలసిన పని గురించి తెలుసు కొని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలియజేశారు. 2024 గెలిచిన తర్వాత 25వేల ఇళ్ల పట్టాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టిస్తామని భరోసా కల్పించారు. రానున్న ఎలక్షన్లో మరొకసారి టిడిపికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డివిజన్లోని ప్రతి ఇంటికి వెళ్లి నవ రత్నా పథకాలను గురించి వివరిస్తూ అలాగే సమస్య లను తెలుసుకున్నారు.టౌన్ అధ్యక్షులు, స్థానిక కార్పొరేటర్, డివిజన్ అధ్య క్షుడు, నాయకులు,కార్యకర్తలు, గృహ సారథులు,అభిమానులు పాల్గొన్నారు.

# ఎస్ఎన్పాడు కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థిగా పాలపర్తి విజేష్ రాజ్

కేంద్ర, రాష్ట్ర పార్టీ అధిష్టానికి ప్రత్యేక కృతజ్ఞతలు
నాన్న అడుగు జాడల్లోనే
రాజకీయ ప్రస్తానం ప్రారంభం
అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజ్
నా కుమారుడ్నీ ఆశీర్వదించండి
డేవిడ్ రాజ్

ఒంగోలు, మేజర్న్యూస్ : సంతనూతలపాడు కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థిగా పాలపర్తి విజేష్ రాజ్ను పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈ మేరకు శనివారం ఒంగోలులోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన అధిష్టానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం చేస్తానని తెలిపారు.

**పార్టీ అధిష్టానికి కృతజ్ఞతలు...**

నాకు సంతనూతలపాడు అసెంబ్లీ అభ్యర్థిగా టిక్కెట్ ఇచ్చి అవకాశం కల్పించిన పార్టీ కేంద్ర, రాష్ట్ర అధిష్టానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టిక్కెట్ రావడానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం, బాపట్ల జిల్లా అధ్య క్షులు గంటా అంజిబాబులకు కృతజ్ఞతలు తెలిపారు.

**నాన్న అడుగు జాడల్లోనే రాజకీయ ప్రస్తానం...**

నాన్న అడుగుజాడల్లోనే తన రాజకీయ ప్రస్తానం



ప్రారంభం అయ్యిందని అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజ్ తెలిపారు. తండ్రి డేవిడ్ రాజు సంతనూతలపాడు నుండి తాను రాజకీయంగా ఎదిగారన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గుండ్లకమ్మ, రామతీర్ధం ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రత్యేక జీవోలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో దళితుల అభ్యున్నతికి, సంక్షేమానికి తొలి ప్రాధాన్యత ఇస్తూ తాను ప్రజా నాయకునిగా నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందారన్నారు. తాను అదే విధంగా సంతనూతలపాడు నుండే రాజకీయ రంగ ప్రవేశం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. తండ్రి రాజకీయ బాటలోనే తాను ప్రయాణిస్తూ పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతానని తెలిపారు.

**మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్తా..**

ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా 9 అంశాలతో రూపుదిద్దుకున్న కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాం. 1. రూ 2 లక్షల వరకు రైతు రుణమాఫీ, 2. ప్రత్యేక హోదా 10 సం. లు గ్యారెంటీ, 3. ఇల్లు లేని వారికి రూ 5 లక్షలతో ఇళ్ళు, 4. ఉచిత విద్య కేజీ టు పిజీ, 5. వృద్ధులకు వితంతువులకు రూ 4 వేలు పెన్షన్, వికలాంగులకు రూ 6 వేలు పెన్షన్, 6. ఉపాధి కూలీకి రోజులకు కనీసం రూ 400 వేతనం, 7. మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా రూ 30 లక్షలు, రాష్ట్రం ద్వారా రూ.2.25లక్షల ఉద్యోగాలు, 9.సిఏఏ, ఎన్ఆర్సీ, ఎన్పిఆర్, యుసీసీ చట్టాలను రద్దు చేయబడుతుంది.

**నా బిడ్డను ఆశీర్వదించండి...**

**- మాజీ ఎమ్మెల్యే డేవిడ్ రాజు**

నా బిడ్డను పాలపర్తి విజేష్ రాజ్ను ఆశీర్వదించండి, వచ్చే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మాజీ శాసన సభ్యులు డేవిడ్ రాజు సంతనూతలపాడు నియోజకవర్గ ప్రజలను కోరారు. ప్రజా సేవ చేసేందుకు తొలి సారి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. మీ ఆశీస్సులతో ఆనాడు గెలిచి సంతనూతలపాడు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేశా, అదే విధంగా నా బిడ్డను కూడా ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తారని డేవిడ్ రాజు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## సైకిల్ ఎక్కిన జీకే నాయుడు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ టీడీపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ సమక్షంలో కొండుబొట్ల వారి పాలెం గ్రామంలో గాళ్ళ కోటేశ్వరరావు (జి.కె. నాయుడు) వారి సతీమణి మాజీ సర్పంచ్ గాళ్ళ విజయ నిర్మల, వారి అనుచరులు బడుగు లుథియ, నక్కా రోశయ్య, దొప్పల జయమ్మ, శ్రీనివాసరావు. వైసీపిని వీడి టీడీపిలో చేరారు. వేగేశన నరేంద్ర వర్మ తెలుగుదేశం కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీకే నాయుడు మాట్లాడుతూ బాపట్లకు వేగేశన నరేంద్ర వర్మ ఎమ్మెల్యే అవ్వాలని రాష్ట్ర ము ఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఎన్నిక కావా లని దృఢ సంకల్పంతో టిడిపిలో చేరినట్లు,సేవే శ్వాస ఓగా ఎన లేని ప్రజాభిమానాన్ని పొందుతున్న వేగేశన నరేంద్ర వర్మకు మద్దతుగా గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు.

## కుట్టు మిషన్ కేంద్రాన్ని సందర్శించిన మాగుంట చందన



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాళ్లూరులో మాగుంట చారిటబుల్ ట్రస్ట్, సింగర్ కంపెనీ ఆధ్వర్యంలో మాగుంట అభిమానులు నడుపుతున్న ఉచిత కుట్టు మెషిన్ శిక్షణా కేంద్రాన్ని యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి సతీమణి చందన సందర్శించా రు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకుంటున్న మహిళలతో కొద్ది సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూ రి బ్రహ్మయ్య, ఐ.శ్రీనివాస రెడ్డి, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన మాగుంట చందన



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరంలో మాగుంట చారిటబుల్ ట్రస్ట్, సింగర్ కంపెనీ ఆధ్వర్యంలో మాగుంట అభిమానులు నడుపుతున్న ఉచిత కుట్టు మెషిన్ శిక్షణా కేంద్రాన్ని యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి సతీమణి చందన సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకుంటున్న మహిళలతో కొద్ది సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమ ంలో ఆత్మకూరి బ్రహ్మయ్య, కాశి రెడ్డి, బి.కార్తీక్, జి.వేణు బాబు, బద్దుల శ్రీను, మహిళలు పాల్గొన్నారు.

## పోలేరమ్మ మహా కుంభాభిషేకంలో నాగార్జున రెడ్డి కుటుంబ సభ్యులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ దేవాలయాల కమిటి ఆధ్వర్యంలో శత రుద్రీయ, శత చండీ యాగ పూర్వక శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ మహా కుంభాభిషేక మహోత్సవంలో గిద్దలూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు పాల్గన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనస భ్యులు ఉడుముల శ్రీనివాస్ రెడ్డి, గిద్దలూరు ఎంపీపీ కడప లక్ష్మి వంశీధర్ రెడ్డి, గిద్దలూరు మండల పార్టీ కన్వీనర్ పులి రామకృష్ణారెడ్డి, శ్రీపోలేరమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ అంబటి బాలరెడ్డి, గిద్దలూరు జేసిఎస్ కన్వీనర్ బి.ఓబుల్ రావు, బుర్ర కృష్ణారెడ్డి, నరవ యువ నాయకు డు నరాల లక్ష్మీరెడ్డి, పేరమారెడ్డి నరేంద్ర రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

# నిరాధారమైన ఆరోపణలు చేస్తే ప్రజలు సహించరు: అశోక్ బాబు

వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తనపై చేసినటువంటి నిరాధారమైన ఆరోపణల పై చర్చించేందుకు తాను సిద్ధమని నక్కా ఆనందబాబు లేదా టిడిపి అధినేత చంద్రబాబు చర్చకు సిద్ధమా అని వేమూ ఓరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు సవాలు విసిరారు. శనివారం మండలంలోని చావలి గ్రామం లో విలేకరులతో మాట్లాడుతూ తానేదో పారాచూట్ ద్వారా నియోజకవర్గానికి దిగుమతి అయినట్లు పేర్కొంటున్న చంద్రబాబు నాయుడు చంద్రగిరి నుంచి కుప్పం ఎందుకు వెళ్లాడు, నారా లోకేష్ మంగళగిరిలో ఎందుకు పోటీ చేస్తున్నారు, ఆయన బావమర్ది బాలకృష్ణ అనంతపురంలో ఎందుకు పోటీ చేస్తున్నాడొ చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదే శాల మేరకు ప్రజాసేవ చేసేందుకు వేమూరు నియోజ కవర్గానికి రావడం జరిగింది అన్నారు,ఇక్కడ టిడిపి అభ్యర్థిగా నున్న ఆనందబాబు ప్రజలకు అందుబాటులో లేకుం



డా గుంటూరులో ఉంటూ కేవలం ఓట్ల సమయంలోనే నియోజకవర్గానికి వస్తారని ప్రజలు తెలియజేస్తున్నారని వివరించారు,తను నాలుగు మాసాల క్రితం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వేమూరు నియోజకవర్గంలో స్థిర నివాసం ఏర్పరచుకొని ఇక్కడే కాపురం ఉంటున్నట్టు గుర్తు చేశారు,చంద్రబాబు నాయుడు అధికారంలో ఉండగా ప్రజలకు ఏం చేశారో చెప్పుకోలేక ఇటు ఓవంటి నిరాధా రమైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందిస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోయారని అటువంటి వ్యక్తిని సైకో జగన్ అంటూ అవ్వా కులు,చావ్వాకులు పేలితే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబు,వారి అధినేత చంద్రబాబు నాయుడు తమను దండుపాళ్లెం బ్యాచ్ గా విమర్శి స్తున్నారని, ఎవరు రౌడీషీటర్లో, ఎవరు దండుపాళ్లెం బ్యాచ్ నొ,ప్రజల్లో తేల్చుకుందామ న్నారు.తను నియో జకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలకు దగ్గరవు తున్న పరిస్థితులను చూసి ఓర్చుకోలేక తనపై అక్కతో ఇటువంటి మాటలు మాట్లాడుతున్నారని అశోక్ బాబు పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీ పీ ఓలు యల్లమాటి మోహనరావు,జాలాది రూబెన్, రాపర్ల నరేంద్ర, పార్టీ నాయకులు బొల్లిమంత ఏడుకొం డలు,గాజుల మోహన్,దాది సుబ్బారావు,గోపాళం రాము,పెరికల పద్మారావు,విష్ణు మొలకల వెంకటరెడ్డి య్య,దాసరి ముత్తయ్య,గాజుల భాను,గాజుల వెంకట కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలి: గంటా

బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్:బాపట్ల పట్టణం పటేల్ నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్చర్జ్ గంటా అంజిబాబు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి జెడీ శీలంను, ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలని కోరారు. బాపట్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు నివాసంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో బాపట్ల పార్లమెంటు అభ్యర్థిగా జెడి శీలం పోటీ చేయుచున్నారు కావున స్థానిక పరిస్థితులపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడు అని గతంలో రాజ్యసభ సభ్యుడిగా శీలం ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశారని. పార్లమెంటు లో బాపట్ల గళం వినిపించేలా శీలం కు అవకాశం కల్పించాలని కోరారు.డబ్బు ఇచ్చే వారికన్నా ప్రజా సేవ చేసే శీలం కు అవకాశం కల్పించాలని కోరారు.ప్రాంతీయ పార్టీ అభ్యర్థులకు బాపట్ల ప్రాంతం గురించి అవగాహన లేదు, వారు స్థానికులు కాదు, వారు ఎక్కడ ఉంటారో ఎవరికి తెలియదు అని అన్నారు.మోడీ కి వాడు, కాదంటే వీడు అన్నట్లు తెలుగుదేశం, వైసిపి లు తొత్తులుగా



మారాయి అన్నారు.బాపట్ల జిల్లా లో అన్ని అసెంబ్లీలకు, పార్లమెంటు స్థానాలకు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బాపట్ల అసెంబ్లీ అభ్యర్థి ప్రకటన మూడు రోజుల్లో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల టౌన్ అధ్యక్షులు దోనేపూడి దేవరాజు బాపట్ల మైనార్టీ పటాన్ రాజేష్ దోనేపూడి రవి చింతా బాబూరావ్ శీలం సాగర్ దండు రేణుక కోన విజయశాంతి కర్లపాలెం పెరికల మరియమ్మ పిట్లవారిపాలెం మండలాధ్యక్షులు ఫిరోజ్ చందు షేక్ సిద్ధిక్ జోగి సురేష్ బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సముద్ర తాబేళ్లను సంరక్షించాలి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామచంద్రపురం సముద్ర తీరం నందు ఆంధ్ర ప్రదేశ్ అటవీ శాఖ, ట్రీ ఫౌండేషన్, ఐటి సి బంగారు భవిష్యత్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన సముద్ర తాబేళ్లు సంరక్షణా కేంద్రం నుండి శనివారం 44 చిన్న తాబేళ్ల పిల్లలను విశ్రాంత తహసీల్దార్ దోగు పర్తి వెంకట సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా సముద్రంలోనికి వదిలారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జీవ వైవిధ్య సంరక్షణలో సముద్రపు తాబేళ్లు సంరక్షణా ప్రధానం అన్నారు. వీటిని పక్షులు, జంతువులు, అడ్డంగా ఉన్న పాత వలల నుండీ కాపాడి సురక్షితంగా సముద్రం లోనికి వదలడం గొప్ప విషయమని సముద్రపు తాబేలు జీవిత కాలం దాదాపు 300 సంవత్సరాల ఉంటుందని తెలిపారు. రామచంద్రపురం సముద్ర తాబేళ్లు సంరక్షణా కేంద్రం నుండి ఇప్పటి వరకు 6 తల్లి తాబేళ్లు పెట్టిన గుడ్ల నుండి 640 పిల్లలను సురక్షితంగా సముద్రం లోనికి వదలడం జరిగిందనీ ఇంకా 19 తల్లి తాబేళ్లు పెట్టిన 1990 గుడ్లు నుండి వచ్చే పిల్ల లను వదల వలచి ఉందని జిల్లా సమన్వయ కర్త శవనం చంద్ర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సముద్ర తాబేళ్లు సంరక్షకులు జాలయ్యా, వెంకటేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ప్రజలనుండి విశేష స్పందన

రేపల్లె, మేజర్‌న్యూస్: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగన్మోహన్రెడ్డి సంక్షేమ, అభివృద్ధి పాలనను మరోసారి స్వాగతించాలని వైఎస్సార్సీపీ యువనేత మోపిదేవి రాజీవ్ కొరారు. పట్టణంలోని 19 వ వార్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గణేష్ తనయులు డాక్టర్ సృజన్, పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైసిపి నేతల తనయుల ప్రచారానికి వార్డు ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోపిదేవి రాజీవ్ మట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో ప్రతి ఇంటికీ అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. మొత్తంగా 19 వ వార్డు సచివాలయ డివిజన్ పరిధిలో సుమారు రూ.22 కోట్ల రూపాయలు వివిధ సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు అందించటం జరిగిందన్నారు. ప్రతి గడపలోను సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు మా ఓటు మీకే వేస్తామంటూ మాట ఇస్తున్నారని చెప్పారు.. జగన్మోహన్ రెడ్డి పాలనలో పిల్లల చదువుకు భరోసా కలిగిందని, సొంతింటి భాగ్యం దక్కిందని, చిరువ్యాపారాలకు ఆర్థిక ఆసరా కలిగిందంటూ తాము పొందిన లబ్ధిని ప్రజలు తెలియజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి రుణం



తీర్చుకుంటామని ప్రజలు స్పష్టం చేస్తున్నారని చెప్పారు. ఈ మేరకు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గణేష్ ను ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ వైస్ చైర్మన్ 19 వ వార్డ్ కౌన్సిలర్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చిమట బాలాజీ,కట్ట సుబ్బారావు, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు చిత్రాల ఒబేద్,కౌన్సిలర్ అద్దెపల్లి వెంకట స్వామి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు దేవిశ్రీప్రసాద్, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు అలా రాజ్ పాల్, వైయస్సార్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ అల్లం శెట్టి శ్రీనివాసరావు, బట్టు అజయ్,పెదపల్లి జాన్ హనోక్, వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా మద్యం అక్రమ నిలవల పై ఉక్కు పాదం

బాపట్ల,మేజర్‌న్యూస్: మే లో జరగబోవు అసె ంబ్లీ, పార్లమెంట్ సాధారణ ఎన్నికల సం ఓదర్భముగా కమిషనర్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, ఆంధ్రప్రదేశ్ ఎం. రవి ప్రకాశ్ ఆదేశాల ప్రకారం డాక్టర్ బి.అరుణ్ రావు, జాయింట్ కమిషనర్, (హెడ్ క్వార్టె ర్స్) జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో వారి కార్యాల యము, బాపట్ల నందు బాపట్ల జిల్లాలో గల స్పెషల్ ఎన్ఫోర్స్మెం ట్ బ్యూరో స్టేషన్ల ఎస్ హెచ్ ఓ లతో సమా వేశము నిర్వహించి, వారి యొక్క పనితీరును సమీక్షిం చారు. అక్కడి నుండి బాపట్ల సెబ్ స్టేషన్ ను సందర్శి ంచి, ఎన్నికల్లో భాగంగా, ఎన్నికల సమయంలో సెబ్ నేరాల అదుపునకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఎలాంటి అసాంఘిక కార్యక్ర మాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ పై సెబ్ స్టేషన్ బాపట్ల నందు పనిచే యుచున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు. అదే విధంగా అక్రమ మద్యం నిల్వలు ఉన్న గోడౌన్లు, అక్రమ మద్యం సరఫరా కేసులలో జి ఆర్ ఓ స్టాఫ్ ను లింక్ చేయవలసినదిగా, అక్రమ కల్లు అమ్మ కాలపై, నాటు సారాయి తదితర నేరాలపై నిఘా పెట్టి వాటిని గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. వాహనముల తనిఖీ లు నిర్వహించి, పొరుగు రాష్ట్రాల నుంచి ఎటువ ంటి మద్యం రవాణా జరగకుండా చూడాలన్నారు. ఏ రాజ కీయ పార్టీలకు కొమ్ము కాయ కుం ఓడా నిష్ప క్షపా తంగా మద్యం అక్రమ నిల్వలపై



చర్యలు తీసుకో వాల ని అన్నారు. జాయింట్ కమిషనర్ బి.అ ఓరుణ్ రావు వెంట మంగళగిరి ఏ ఈ ఎస్ జి. నరసిం హరావు ఉన్నారు. ఈ సమీక్షా సమావేశ ము నందు బాపట్ల జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారి సి.హె చ్.వి.మహేష్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ సూపెరిం టెం డెంట్ గోవింద నాయక్ పాల్గొన్నారు.

## ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిన 50 కుటుంబాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో కంభం మండలం, తురిమెళ్ళ పంచాయతీలోని మదారుపల్లె గ్రామానికి చెందిన 50 కుటుంబాలు మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టీడీపీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మే 13న జరిగే ఎన్నికల్లో స్థానికంగా నివాసం ఉండే అశోక్ రెడ్డికీ, పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డిలకు అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టీడీపీలో చేరిన వార్డు మెంబర్ ఉదయగిరి మురళీ, మాజీ వార్డు మెంబర్ ఉదయగిరి రమణ, ఉదయగిరి మోహన్, మల్లెబోయిన తిరుపతి, కొత్తపల్లి రాజ భాయ్, యేలే శ్రీనివాసులు, మల్లెబోయిన ఆంజనేయులు, మద్దికట్ల సుబ్బారావు, మూల ఈశ్వర్ రెడ్డి, యేలేం మురళీ, ఉదయగిరి వెంకటయ్య, పార్ష శ్రీనివా సులు, మల్లెబోయిన శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ రాజీనామా ఉపసంహారణ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: వైసిపి ఇన్చార్జి కుందూరు నాగార్జున రెడ్డి, ఎర్రగొండపాలెం వైసిపి ఎంపీపీ కిరణ్ కుమార్ గౌడ్, సర్పంచ్ కంచర్ల కేశవయ్య గౌడ్‌తో కలిసి గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కంచర్ల కోటయ్య ఇంటికి వచ్చి డైరెక్టర్ పదవికి పార్టీకి ఇచ్చిన రాజీనామాను ఉపసంహరించుకోవాలని తెలియజేస్తూ బీసీ కమ్యూనిటీ హాల్ శాంక్షన్ చేయడమే కాకుండా దానికి సరిపడే నిధులను కూడా సమకూరుస్తానని వాగ్దానం చేశారు. ఎలాంటి పదవిని డిమాండ్ చేయకుండా కేవలం బీసీల కొరకు ఇంతటి నిర్ణయం తీసుకోవడం నీ వ్యక్తిత్వానికి నిదర్శనమని తెలియజేశారు. ఇంతటి సీనియర్ బీసీ నాయకులు రాజీనామా చేయడము బాధగా ఉందని తెలియజేశారు. వెంటనే మీ రాజీనామాను ఉపసంహరించుకోవాల్సిందిగా తెలియజేశారు. అందులకు అంగీకరించి నా రాజీనామాను ఉపసంహరించుకుంటూ మీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలియచేశారు.

## నా ప్రతి అడుగూ ప్రజా సేవ కోసమే

- మార్కాపురం ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించండి
- మార్కాపురం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబు



మార్కాపురం, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో నన్ను ఆదరించి ఆశీర్వదించండని, నేను వేసే ప్రతి అడుగూ ప్రజా సేవ కోసమేనని, మార్కాపురం నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని మార్కా పురం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. శనివారం మార్కాపురం టౌన్‌లోని 4వ బ్లాక్ లోని శివాలయం ఆర్చి, కోనేటి వీధి ప్రాంతాల్లోని పలు వీధుల్లో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా ప్రతి గడపకు వెళ్లి జగనన్న పాలనలో అందించిన మంచిని వివరించి కరపత్రాలను అందచేశారు. అనంతరం ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు.

# బెల్ట్ షాపులపై పోలీసు పంజా: ఎస్ఐ శ్రీకాంత్




కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలో ఈ మధ్యకాలంలో ప్రభుత్వ మందు దుకాణాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు బెల్ట్ షాపుల వ్యక్తులు ఒక అభిప్రాయంతో పని చేస్తున్నట్లు మండలంలో మహిళలు బహిరంగనే వాపోతున్నారు. మధ్యాహ్నం దాకా షాప్ నిర్వహించి మూసివేయటం మద్యం స్టాక్ లేదనడం మద్యం షాపులో ఉద్యోగుల వంతైంది. ఏం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో మద్యం ప్రియులు అధిక ధరలు హెచ్చించి బెల్ట్ షాపుల నివాహకులు కాడా ప్రాదేపడాల్సిన పరిస్థితి కురిచేడు మండలం వుంతయింది. మండలానికి రెండు మద్యం షాపులు ఉంటే రెండిట్లో స్టాక్ అయిపోవడం అడిగే వారే లేకపోవటం మద్యం ప్రియులు సర్వం ఆర్థికంగా చితికిపోవడం ఇది ఇక్కడ జరుగుతున్న పరిస్థితిని అందరికీ తెలిసిన విషయమే. సమాచారం అందుకున్న కురిచేడు ఎస్సై శ్రీకాంత్ తనదైన శైలిలో ఈ మధ్యకాలంలో బెల్ట్ షాపులను తనిఖీ చేసి అక్రమ మధ్య మద్యాన్ని సీజ్ చేస్తున్నారు. ఆయన ప్రతిభను గుర్తించి కురిచేడు ప్రజలు ప్రశ్నిస్తున్న జల్లు కురిపిస్తున్నారు. అయితే బెల్టు షాపులు నిర్వహించే వ్యక్తులు ఏ షాపు నుంచి అక్రమ మద్యం పొందుతున్నారు గమనించి ఆ షాపు ఉద్యోగులపై కూడా చర్య తీసుకుంటే బాగుండు నియంత్రణ మద్యం షాపుల ఉద్యోగులపై వేటు ఉంటే తప్ప ఇలాంటి అక్రమాలకు పాల్పడకుండా ఉంటారని ప్రజలు వాపోతున్నారు. ఇందులో భాగంగా శనివారం కూడా ఎస్సై శ్రీకాంత్ షాప్లపై తనిఖీ చేసి 45 బాటిల్లు సీజ్ చేయటం జరిగింది. ఈ మధ్యకాలంలో రోజుకి 10 ఆదాయంతో బెల్ట్ షాపులు వాళ్ళు పొందుతున్నారంటే మద్యం షాపుల సిబ్బందికి ఎంత మాములు పోతున్నాయి అర్థమవుతుంది. కురిచేడు మండల ఎస్సై శ్రీకాంత్ ఎంతో చాకచక్యంగా మండల బెల్ట్ షాపులో అక్రమ మద్యం అమ్మకుండా కంట్రోల్ చేస్తారని ప్రజల్లో విశ్వాసం ఏర్పడ్డది. ఏమైనాప్పటికీ ఈ మద్యం లభించే మద్యం షాపుల ఉద్యోగులపై వేటు పడితే తప్ప బెల్టు షాపులను పూర్తిస్థాయిలో నివారణ చేయలేని పరిస్థితి కురిచేడు మండలంది. శిక్షలు కఠినంగా ఉంటే తప్ప బెల్ట్ షాపులు నిర్వహణ దారుల్లో మార్పు రాని పరిస్థితి.

# డివిజన్ స్థాయిలో సిద్ధార్థ జూనియర్ కాలేజీ ప్రభంజనం








మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆర్టీసీ డిపో ఎదురుగా బోడపాడు రోడ్డులో నిర్మించిన సిద్ధార్థ జూనియర్ కళాశాల స్థాపించిన రెండో సంవత్సరంలోనే మార్కాపురం డివిజన్లోనే ప్రథమ స్థానంలో నిలిచిన ఏకైక విద్యాసంస్థ అని చెప్పడానికి సంతోషిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కాలేజీ కరస్పాండెంట్, చైర్మన్ గోలమారి వెంకట్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ నిన్న అనగా శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో సిద్ధార్థ కాలేజీ విద్యార్థులు డివిజన్ స్థాయిలోనే మొదటి స్థానం పొందాలని ఇద్దరు విద్యార్థులని తెలిపారు. 2023-2024 ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విద్యార్థినులు భారతి ఎస్.కె.తస్లీమ్‌లు 470 మార్కులకు 464 మార్కులతో జిల్లా, డివిజన్ స్థాయిలో సత్తాచాటారన్నారు. హిమబిందు 463 మార్కులతో పట్టణ స్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. బైపీసీ విభాగంలో ఎం.గాయత్రి (430/440), సీఈసీ విభాగంలో మోజేష్ (444/500) మార్కులతో రాణించారని తెలిపారు. ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం విద్యార్థి వై.శివారెడ్డి (980/1000) మార్కులతో సత్తాచాటారు. అదేవిధంగా మొదటి సంవత్సరం ఇంటర్ ఫలితాలలో 400లకు పైగా మార్కులు 20 మంది విద్యార్థులు సాధించారని వారు తెలిపారు. అంతేకాకుండా ఇంతటి విజయాన్ని సిద్ధార్థ కాలేజీకి అందించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ గొలమారి శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ ఎన్.పెద్ద కాశయ్యలు అభినందనలు తెలిపారు.

## వైసీపీ నాయకులు టీడీపీలోకి చేరిక



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా చీమకుర్తి మండలం పిడతలపూడి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శంఖారావం బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో పాల్గొన్ని ఇంటి ఇంటికి వెళ్లి టీడీపీ మ్యానిఫెస్ట్ పథకాల గురించి వివరి ఓస్తూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి మీ విజయ్ కుమార్‌ని ఆశీర్వాదించాలని కోరారు. గ్రామంలో 35 కుటుంబాలు వైసీపీ నుండి సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ సమక్షంలో టీడీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, గ్రామ సర్పంచ్ పాలవల్లి సింగారెడ్డి, ఉప సర్పంచ్ కొంగల లక్ష్మణ్, గ్రామ పార్టీ అధ్యక్షులు చిదానబోయిన వెంకట్రావు, కడియాల సుబ్బారావు, తూమాటి వెంకట్రావు, ఏడుకొండలు, మరెడ్డి నరప్పారెడ్డి, వాకా శ్రీనివాస్ రెడ్డి, వల్లూరి బ్రహ్మనాయుడు, కొంగల ఆదినారాయణ, కొంగల నరేంద్ర, మొనగాంటి నరసింహాచారి, వేల్పుల వెంకటేశ్వర్లు, వంశీ, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి, నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో చంద్రబాబు లక్ష ఓట్ల మెజారిటీతో గెలవాలి

### కాపు సోదరులు కూటమి అభ్యర్థుల విజయానికి సహకరించాలి ఆకుపాటి వెంకటేష్

పామూరు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నిర్వహిస్తున్న ఎన్నికల శంకరావంలో భాగంగా కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాపు, బలిజల ఆత్మీయ సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ నేతృత్వంలో తెదేపా 8 వ సారి నారా చంద్రబాబు నాయుడుని లక్ష ఓట్ల మోజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని 4వ సారి ముఖ్యమంత్రిని చేసి రాష్ట్ర ప్రజల భవిష్యత్‌ను కాపాడు కోవాలని రాక్షస రాజ్యం పోయి రామరాజ్యం రావాలని తెలగ బలిజ కాపు ఒంటరి కులాల ప్రజలు, నాయకులు ఎన్డీయే కూటమికి మద్దతు పలకాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా



తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్సీ కంచర్ల శ్రీకాంత్ కాపు జెఏసి నాయకులు సిద్ధి నూకరాజు, రామమూర్తి, కె.చిన్న బాబు, ఆకుపాటి వెంకటేష్, కుప్పం నియోజకవర్గ కాపు నాయకులు ఎమ్.ప్రభాకర్, పెద్దలు గోపి, టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి కాపు నాయకులు పాల్గొన్నారు.

# కొండేపి నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటా: ఎంపీ అభ్యర్థి భాస్కర్ రెడ్డి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కొండేపి నియోజవర్గంలో ప్రజలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని ఒంగోలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ప్రస్తుతం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని జరుగమల్లిలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పరిచయ కార్యక్రమం మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ మండల ఉపాధ్యక్షులు దుంప అనిల్ కుమార్ రెడ్డి మండల జెఏసి కన్వీనర్ టి రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు కొండేపి నియోజవర్గ వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు ఈ కార్యక్రమం ఈ సందర్భంగా ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఎటువంటి వ్యాపార సంస్థలు లేవని తనకున్నంత ప్రజలతో మమేకై ఉండటం ప్రజల వద్దకు పరిపాలించడం



ప్రజలకు ఏదో చేయాలని ఉద్దేశం తపన తప్ప తనకు మరో వ్యాపారాలు ఏమీ లేవని ఎప్పుడు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని వంగూరు వైఎస్ఆర్ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. కానీ పేద ప్రజల కోసం కార్యకర్తల కోసం ఎప్పుడు ఎల్లప్పుడూ సమస్యలు పరిష్కరించడం కోసం అందుబాటులో ఉంటానన్నారు అంతే తప్ప కార్యకర్తలు ఎవరైనా బెదిరించిన వారిని ఉపేక్షించేది లేదని వారు ఎంతని వారైనా సరే ఊరుకునే పరిస్థితి ఉండదని దేనికైనా సై అంటూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు. అయితే కొండేపి నియోజకవర్గం గత పది సంవత్సరాల నుంచి తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తున్నారు తప్ప కొండేపి నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు దాని కారణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చిన్న పొరపాట్లే అని కార్యకర్తలు, నాయకులు కలిసిమెలిసి సరిదిద్దుకుంటే 2024లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా కొండేపిలో ఎగరవేయాలని మరోసారి గుర్తు చేశారు. ఆ కార్యకర్తలతో పాటు కూడా నేను కూడా పని చేస్తానని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు పిన్నిక శ్రీనివాసులు, సిహెచ్ శ్రీనివాసులు, సిహెచ్ సురేష్, పాలడుగు జగదీష్, పాడిబండ్ల నాగేశ్వరరావు, మాలకొండయ్య, మల్లికార్జున్ రెడ్డి, నాగినేని భాస్కర్ చౌదరి, డిశంకర్ రెడ్డి, జరుగుమల్లి సొసైటీ ప్రెసిడెంట్ మాజీ కన్వీనర్ గాలి శీను, బొట్లగుంట మాలాద్రి, పాలేటి రవి, కే.మధు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి ప్రత్యేక కృషి

**- నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో ఉగ్ర**

కనిగిరి, మేజర్‌న్యూస్: మానవ పుట్టుక నుంచి చావు వరకు అన్ని కార్యక్రమాలలోనూ వృత్తిరీత్యా ఉంటూ సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న నాయి బ్రాహ్మణులు నేటికీ వెనుకబాటుకు గురికావడం బాధాకరమని వారి అభ్యున్నతికి తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలియజేశారు. కనిగిరి పట్టణంలోని శివనగర్ కాలనీలో టిడిపి నాయి బ్రాహ్మణ సాధికార సమితి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను నాయి బ్రాహ్మణ సంగీయులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే నాయి





బ్రాహ్మణుల అభ్యున్నతికి అవసరమైన పథకాలను అమలు చేయించేందుకు అధిష్టానం దృష్టికి తీసుకుపోయి కృషి చేస్తానని తెలిపారు. కనిగిరిలో తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపల్ ఎన్నికలలోపు నాయి బ్రాహ్మణులకు నివేషణ స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. సంగీత కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు, సెలూన్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు కృషి చేయడం జరుగుతుంది అన్నారు. నాయి బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. వెనుకబడిన కనిగిరి ప్రాంత అభివృద్ధికి నారా చంద్రబాబునాయుడు వద్ద నుంచి ఐదు హామీలను తీసుకోవడం జరిగిందని వాటి అమలకు అవిశ్రాంత కృషి చేయడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి దోహదపడతాయన్నారు. పదవులతో పని లేకుండా ప్రజా సేవే లక్ష్యంగా కనిగిరి కనకగిరిగా మార్చేందుకు పాటుపడడం జరుగుతుందని తెలిపారు. తొలుత నాయి బ్రాహ్మణ సంగీలు మేళ తాళాలతో సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించి మద్దతు తెలియజేశారు.టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పుటూరు బాల గురుస్వామి, టిడిపి జిల్లా సాధికార కమిటీ కన్వీనర్ పాలూరు సత్యం, సభ్యులు పిల్లుట్ల సుధాకర్, కొణిదల మోహన్ రావు, పసుపుల శివరాం, రాయపాటి నాగరాజు, పథకమూరి రమేష్, ఈదర చిరంజీవి, ఈదర రవికుమార్, కనిగిరి నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు పాలూరి శివప్రసాద్, రాచర్ల వెంకటనారాయణ, చింతలపూడి వాసుదేవరావు, పచ్చవ చంద్రశేఖర్, చింతలపూడి తిరుపాలు, డి.కాశయ్య, చింతలపూడి చిన్న వెంకటసుబ్బయ్య, పెరుగుపల్లి తిరుపతయ్య, పట్టేపురపు అక్కమ్మ, కనిగిరి మనోహర్ రావు, ఈదర వెంకటేశ్వర్లు,చెరుకూరి కాశయ్య, రాజమహేంద్రవరపు మురళి, ఈదర కోటయ్య, పథకమూరి నారాయణ, గుడిపాటి శ్రీను, భోదనం ముని, ఈదర శ్రీనివాసులు, టిడిపి నాయకులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, రాచమల్ల శ్రీనివాసరెడ్డి, ఎస్.విజయ భాస్కర్ రెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, వివిఆర్ మనోహర్రావు, షేక్ ఫిరోజ్, కోట సురేష్, కొలిపర్తి మారుతి, అన్నవరపు రమణయ్య, ఈర్ల విజయ రామరాజు, చెరుకూరి నరసింహారావు తదితరులు

## వైకాపా ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో సాగనంపుదాం







- ప్రజలు సంతోషంగా ఉండాలంటే టిడిపి అధికారంలోకి రావాలి
- ఎంపి అభ్యర్థి మాగుంట,ఎమ్మెల్యే అభ్యర్థి కందులను గెలిపించండి
- తండ్రుల గెలుపుకోసం ప్రచారం నిర్వహించిన తనయులు
- రాఘవరెడ్డి,విగ్నేష్‌రెడ్డిలకు ఘనస్వాగతం పలికిన సర్పంచ్ కాంతమ్మ

పొదిలిరూరల్,మేజర్‌న్యూస్: వైకాపా ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో సాగనంపుదామని ఒంగోలు టిడిపి పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డిల తనయులు మాగుంట రాఘవరెడ్డి,కందుల విగ్నేష్‌రెడ్డిలు కోరారు.శనివారం మండలంలోని కుంచేపల్లి పంచాయతీలో సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి వైకాపా అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేత విధానాలు,మోసాల గురించి ప్రజలకు వివరించారు.అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలంటే రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావాలన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు.వైకాపా 5 సంవత్సరాల పాలనలో జరిగిన అభివృద్ధి సూన్యమని విమర్శించారు.

జగన్ ముఖ్యమంత్రి అవ్వడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న ఖర్మ అని దుయ్యబట్టారు.ఎన్నికల ప్రచారానికి వచ్చిన మాగుంట రాఘవరెడ్డి,కందుల విగ్నేష్‌రెడ్డి,జనసేన నాయకులు వరికూటి నాగరాజులకు సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ,వరికుంట్ల అనిల్‌లు శాలువాలు కప్పి గజమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు,మాజీ సర్పంచ్ కాటూ రి చిన్నబాబు,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్,అధికార ప్రతినిధి షేక్ యాసిన్,మండల టిడిపి అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి,పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్,జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష,జిల్లా లీగల్‌సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్,మండల ప్రధానకార్యదర్శి కాటూరి శ్రీను,మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్,మాజీ సర్పంచ్ ఉలవా గోపి,మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు(ఎంపి),మాజీ ఎంపిటిసిలు సయ్యద్ ఇమాంసాహెబ్,గాలిముట్టి నరసింహారావు,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున,సర్పంచ్ సన్నెబోయిన సుబ్బారావుయాదవ్,మహిళా నాయకులు షేక్ షహనాజ్‌బేగం,యువనాయకులు షేక్ కాలేషా,మహ్మద్,ఖల్ నాయక్,షేక్ మౌలాలీ,తానికొండ వెంకట్రావ్,గ్రామపార్టీ అధ్యక్షులు పేరం గోవిందరెడ్డి,బాదం రవి, వరికుంట్ల డేవిడ్,వరికుంట్ల నిరంజన్,మత్తయ్య,మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌ఆర్‌కు ఓటేద్దాం... కందుకూరును అభివృద్ధి చేసుకుందాం

**- సౌజన్య ప్రచారానికి భారీగా మద్దతు పలుకుతున్న పట్టణ వాసులు**





కందుకూరు, మేజర్‌న్యూస్: గడిచిన ఐదేళ్లలో కందుకూరు పట్టణ అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని, ఈసారి సైకిల్ గుర్తుకు ఓటువేసి సమస్యలన్నీ పరిష్కరించుకుందామని కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య అన్నారు. ఇంటూరి నాగేశ్వరరావును ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని ఎంపీగా గెలిపించుకుంటే అంతా మంచి జరుగుతుందని అన్నారు. కందుకూరు పట్టణంలోని 17వ వార్డు, తూర్పు కమ్మపాలెంలో శనివారం సాయంత్రం స్థానిక నేతలు, మహిళలతో కలిసి సౌజన్య ఇంటింటి ప్రచారం చేశారు.

**స్థానికేతరులను నమ్మి మోసపోవద్దు...**

నియోజకవర్గంతో సంబంధంలేని వ్యక్తులు ఓట్ల కోసం వస్తున్నారు, వారు చెప్పే మాటలు విని మోసపోవద్దు, స్థానికుడైన ఇంటూరి నాగేశ్వరరావుకు ఒక అవకాశం ఇవ్వండి అంటూ స్థానికులను అభ్యర్థించారు. గతంలో చంద్రబాబు పరిపాలనను ఈ ఐదేళ్లలో జగన్ పాలనను బేరీజు వేసుకొని రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు. టిడిపి మినీ మేనిఫెస్టోలోని పథకాల గురించి వివరిస్తూ ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రచార కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు దివి శ్రీనివాసరావు పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసులు, స్థానిక నాయకులు జంపాల శ్రీకాంత్, రావి వెంకటేశ్వర్లు, అమర రామలింగయ్య, బెల్లం వెంకటేశ్వర్లు, దివి వెంకటేశ్వర్లు, చిమట సుబ్బారావు, గోసు బాలకృష్ణ, అత్తంటి కృష్ణయ్య, అత్తంటి మాధవరావు, సంగా పాండురంగారావు, పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మిరాజ్యం, ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, ఆముదాలపల్లి ధనలక్ష్మి, సుభాషిణి, కవిత, పట్టణ కమిటీ మహిళలు పాల్గొన్నారు.

## ఇంటూరి ఎన్నికల ప్రచారానికి భారీ స్పందన

వలేటివారిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పోలినేనిపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. నాగేశ్వరరావుకు వలేటివారిపాలెం మండలంలో ఏ గ్రామానికి వెళ్లిన ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తుంది. తొలుత పోలినేనిపాలెం గ్రామంలోని దేవాలయంలో నాయకులు, కార్యకర్తలు, మహిళల కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, సోదరీమణులు తో కలిసి ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టబోయే సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా వివరిస్తూ ముందుకు సాగారు.

చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే తల్లికివందనం పేరుతో ఇంట్లో చదువుకునే ప్రతి బిడ్డకు సంవత్సరానికి 15000 రూపాయలు నేరుగా అందజేస్తారు అన్నారు. దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం రాగానే పోలినేనిపాలెం గ్రామంలో మౌలిక వసతుల కల్పన కు కృషి చేస్తానని, ఎస్సీ, బీసీ కాలనీలో తాగునీటి సరఫరా కొరకు ప్రత్యేక పైపు లైన్ ఏర్పాటు చేసి





నీటి సమస్యను పరిష్కరిస్తానని, పోలినేనిపాలెం నుంచి విప్పగుంట వెళ్లే మట్టి రోడ్డును తారు రోడ్డుగా మారుస్తానని, గ్రామంలో నుంచి ఆంజనేయ స్వామి గుడికి వెళ్లేందుకు రోడ్డు నిర్మిస్తానని నాగేశ్వరావు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం , గ్రామ పార్టీ అధ్యక్షుడు మానికొండ కొండయ్య, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గొట్టిపాటి హరికృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ ఘట్టమనేని లక్ష్మీనరసింహం, నాయకులు మామిళ్ళపల్లి మాధవరావు, మాదాల చిరంజీవి, పొన్నగంటి మురళి ఉట్లపల్లి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసుకుందాం




కనిగిరి, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి తరుపున పోటీ చేస్తున్న తనను ప్రజలు ఓటుతో ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపుతానని టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు.

స్థానిక అమరావతి గ్రౌండులో కనిగిరి మండలం ఎన్.గొల్లపల్లి ఉప సర్పంచ్ జిల్లెల్ల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు నుంజల చెన్నయ్య, గూడూరి నాగమణి, కటికల ఎలీసమ్మ, మితకాల రవి, పల్లపాటి వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి కొండలరావు, కటికల ఎస్తేరమ్మ మరో 48 కుటుంబాలు వైసీపిని వీడి టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో

## ఎన్.గొల్లపల్లి ఉప సర్పంచ్, 8మంది వార్డు సభ్యులు తెదేపాలో చేరిక

టీడీపిలో చేరారు. అలాగే వెలిగండ్ల మండలం గోకులంకు చెందిన 12 కుటుంబాలు రోసిబాబు, బుజ్జి బాబు, కృపయ్య, దేవధానం, ప్రసాద్, ధనమ్మ, యోబు, వెంకటమ్మ తదితరులు వైసీపిని వీడి టీడీపిలో చేరారు. పార్టీలో చేరిన వారికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే టీడీపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అవ్వా తాతలకు ప్రతి నెలా 4 వేలు, వికలాంగులకు 6 వేలు పింఛన్ నగదును వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే వచ్చి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు .వెలిగొండ ప్రాజెక్టు, నిమ్జ్, ట్రిపుల్ ఐటీ, నడికుడి రైల్వే లైను, ఇంటింటికి కుళాయి నీరు వంటి సమస్యల పాతిష్కరానికి కృషి చేస్తానని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు కుందురు తిరుపతిరెడ్డి ,దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, చిలకల వెంకటేశ్వరరెడ్డి, గోనా ప్రతాప్, జాన్సన్, కొండు విజయభాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రతి వీధి చిన్నబోతుంది కూటమి ప్రచారంతో...



బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ ప్రజలు ఓ మంచి నాయకుడ్ని చూసి 5 ఏళ్ళు అయ్యింది, ఓ సేవా మూర్తిని తమ ప్రజా ప్రతినిథిగా ఎన్నుకునేందుకు తహతహ లాడుతు న్నారని తెలుగు దేశం కూటమి ప్రచారంలో భాగంగా స్వచ్ఛందంగా తరలి వస్తోన్న జనాభిమానాన్ని చూస్తోంటే? ఇట్టే అర్థమవుతోంది. పసుపు జెండాను చూస్తే చాలు జనాలు అభిమానంతో ఊగిపోతున్నారు. జైజై ద్వానాలతో స్వాగతం పలుకుతున్నారు. పల్లె, పట్టణం, ఊరూ వాడా అనే తేడా లేకుండా టీడీపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ని గెలిపించుకునేందుకు నేను సైతం అంటూ ప్రతి ఒక్కరూ ముందుకు వస్తున్నారు 1983లో ఆంధ్రుల అన్న తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించి, ప్రచారం చేసినప్పుడు జనం ఎలాగైతే? జయ జయ ద్వానాలు పలికారో? అదే తీరు ప్రస్తుతం బాపట్లలో కనబడుతోందని చెప్పడం అతిశయోక్తి కాదేమో? ఓ వైపు జనసైనికులు, మరోవైపు బీజేపీ కార్యకర్తలు, అభిమానులు, మూడు పార్టీల నాయ కులు విజయమే లక్ష్యంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎక్కడ చూసినా పసుపు దళపతి నరేంద్ర వర్మ గెలుపు కోసమే మాట్లాడు కుంటున్నారు. రాష్ట్రంలో చంద్రన్న పాలన రావాలని, సంకీర్ణ కూటమి విజయ భావుటా ఎగురవెయ్యాలని కోరుకోని ప్రజలు లేరు. అయిదేళ్ల పాలనలో అభివృద్ధికి నోచుకోని గ్రామాల ప్రజలు సంకీర్ణ కూటమి గెలుపును కాంక్షిస్తున్నారు. ప్రచారంలో భాగంగా బాపట్ల పట్టణ 24 వ వార్డులో టీడీపి కూటమి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ సతీమణి హరికుమారి, బాపట్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ సతీమణి శిరీష చేపట్టిన ప్రచారంలో భాగంగా జనం బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా జన నీరాజనాలతో ప్రచారం జోరందుకుంది. హరికుమారి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నరేంద్రవర్మని, ఎంపీగా కృష్ణ ప్రసాద్ని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ సతీమణి శిరీష మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత దేశ ఖ్యాతిని చాటి చెప్పిన గొప్ప నాయకులు మోదీ, చంద్రబాబు నాయుడుని వారి సారథ్యంలో ప్రజాసేవ చేసేందుకొచ్చిన ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ని, ఎమ్మెల్యేగా నరేంద్ర వర్మ ని సైకిల్ గుర్తుకి ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపి, జనసేన, బీజేపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఈవిఎంల తరలింపు ప్రారంభం

## మామిడిపాలెం గోదాములో ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ర్యాండమైజేషన్ ప్రకారం ఈ.వి.ఎం.లను సంబంధిత నియోజక వర్గాలకు పంపుతున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్కుమార్ చెప్పారు. ఈదిశగా స్థానిక మామిడిపాలెంలోని ఈ.వి.ఎం గోదాము ప్రాంగణంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం ప్రారంభించిన ఈ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ.వి.ఎంల మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించామన్నారు. దీనికి అనుగుణంగా శనివారం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లకు, ఆదివారం జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈ.వి.ఎంలను ర్యాండమైజేషన్ ప్రకారం ఆయా నియోజకవర్గాలకు తరలిస్తామన్నారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నియోజకవర్గస్థాయిలో రెండో విడత ర్యాండమైజేషన్ చేసి, పోలింగ్ కేంద్రాల వారీగా ఈ.వి.ఎం.లను తరలిస్తామన్నారు. ఈకార్యక్రమంలో డి.ఆర్.ఓఆర్.శ్రీలత, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కిమ్స్‌లో అరుదైన 'ఎండోస్కోపిక్ చికిత్స'

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కిమ్స్‌లో హాస్పటిల్‌లో అరుదైన ఎండోస్కోపిక్ చికిత్స జరిగింది. శనివారం వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేర్ల సమావేశంలో చికిత్స గురించి వైద్య బృందం వివరించారు. ఎర్రగొండపాలెం వాసి 24 సంవత్సరాల వయస్సు గల ఒక మహిళ అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్‌కి వచ్చారు. డా. అశోక్ కుమార్ వేములపాటి, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు సంప్రదించారు. పరీక్షించి డాక్టర్ ఆమెకు 'అచలాసియా కార్డియాతో' భాదపడుతున్నట్లు గుర్తించారు. డా. అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఈ అచలాసియా చికిత్స చాలా సంక్లిష్టమైనదని, పెద్ద పెద్ద నగరాలలో మాత్రమే అందుబాటోలో ఉన్న ఈ చికిత్సను శస్త్ర చికిత్స ద్వారా గానీ లేదా ఎండోస్కోపి ప్రక్రియ అయిన ద్వారా చేయవచ్చు అని తెలిపారు. ఇప్పటి వరకు ఇటు వంటి చికిత్సను మహానగరాలలో మాత్రమే చేస్తారని, అధిక ఖర్చుతో కూడుకున్నదని తెలిపారు. మొట్టమొదటి సారిగా మన జిల్లాలోని ఒంగోలు, కిమ్స్ ఆసుపత్రి నందు ఈ చికిత్సను చేయటం జరిగిందన్నారు. కిమ్స్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా. టి శ్రీహరి రెడ్డి మాట్లాడుతూ చికిత్సలో పాల్గొన్న డా. అశోక్ కుమార్ వేములపాటి, గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ వైద్య బృందాన్ని టెక్నీషియన్లని అభినందించారు. అత్యాధునిక వైద్య సేవలు ప్రకాశం జిల్లా వాసులకి ఎప్పటికపుడూ అందుబాటులోకి తీసుకుని రావడానికి సహకరించిన కిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బొల్లినేని భాస్కరరావుని, ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ టి.గిరినాయుడుని కిమ్స్ హాస్పిటల్ ఒంగోలు ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె.అంకిరెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డా. టి శ్రీహరిరెడ్డికి జనరల్ మేనేజర్‌మార్కెటింగ్ అమర్నాధ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

## అవినీతిపరుడు అధికారం చేపడితే నాశనమే - తల్లికి, తోబుట్టువులకు న్యాయం చేయని జగన్

## రాష్ట్రంలో మహిళలకు ఏం న్యాయం చేస్తారు - గొట్టిపాటి లక్ష్మికి ప్రజలు బ్రహ్మరథం



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అని, అభివృద్ధికి చిరునామా టిడిపి అయితే విధ్వంసానికి కేర్ అఫ్ అడ్రస్ వైకాపా అని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి నగర పంచాయతీలోని 10వ వార్డులో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ సొంత తల్లితో బుట్టువుల పుట్టిన ఊరులో కొంగుచాచి న్యాయం అడుగుతున్నారని, వారికి న్యాయం చేయలేని జగన్ రాష్ట్రంలోని మహిళలకు ఏమి న్యాయం చేస్తాడన్నారు. జగన్ మాట్లాడే మాటలు దెయ్యాలు వేదాలు వళ్ళించినట్లుగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో వైకాపా పాలన వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో మహిళలపై అఘాత్యాలు పెరిగిపోయాయాని అన్నారు. అవినీతి తప్ప అభివృద్ధి లేదన్నారు. అవినీతిపరుడు అధికారం చేపట్టి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసారని అన్నారు. గొట్టిపాటి లక్ష్మి ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మహిళలు ఏదిరేగి స్వాగతం పలికి హారతలు ఇచ్చి ఆహ్వానం పలుకుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారాపుశెట్టి పాపారావు, మాజీ ఇంచార్జ్ పమిడి రమేష్, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, కౌన్సిలర్ పసుపులేటి శేషమ్మ దత్తాత్రేయ, తెలుగు మహిళా నాయకురాలు శోభారాణి, నారాయణ, మధు బీజేపీ నాయకులు తిండి నారాయణ రెడ్డి, బీజేపీ ఇంచార్జి మాడపాకుల శ్రీను, జనసేన పట్టణ అధ్యక్షులు చాతరాసి కొండయ్య, ప్రోగ్రాం కమిటీ మెంబెర్ చిరంజీవి, నాయకులు పాపారావు, తెలుగు దేశం, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.




**వైకాపా నుంచి తెదేపాలోకి పది కుటుంబాలు చేరిక**

దర్శి నియోజకవర్గంలో టిడిపిలో చేరికలు పెరిగిపోతున్నాయి. దీనితో టిడిపి క్యాడర్‌లో జోష్ రోజురోజుకు పెరిగిపోతుంది. ముండ్లమూరు మండల సీనియర్ వైకాపా నాయకులు, మారెళ్ల మాజీ సొసైటీ అధ్యక్షులు మట్టా సుబ్బారెడ్డి, మరో పది కుటుంబాలు టిడిపిలో చేరారు. వారికి దర్శి ఎన్.డీ.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కండువా కప్పి ఆహ్వానం పలికారు.

ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ గొట్టిపాటి హనుమంతరావు, నరసయ్యతో మంచి సంబంధాలు ఉన్నాయని, సేవకు మారు పేరు గొట్టిపాటి కుటుంబం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కడియాల లలిత్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, ప్రముఖ న్యాయ వాది వీరపనేని రంగ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో ఎరిక్షన్ బాబు కుటుంబ సభ్యులు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఉప్పలగుట్ట కాలనీలో, పోస్ట్ ఆఫీస్ బజార్‌లలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా, కుమారుడు గూడూరి అజిత్, ఎరిక్షన్ బాబు చెల్లెలు కోల కేథరీన్, వారి కుమార్తె భావన, కుమారుడు శశి ప్రీతం, ఎనుబూరి ఎస్తేర్ రాణి పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటికి తిరిగి ఓటర్లను కలుసుకొని వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నామినేషన్ వేసే వ్యక్తులకు సందేహాలు ఉంటే ఎన్నికల అధికారులను కలవవచ్చు



దర్శి, మేజర్‌న్యూస్: నామినేషన్ వేయు వ్యక్తులు ఏమైనా సందేహాలు ఉన్నా, ఫారంలు తీసుకోవాలన్నా ఆర్ఓ కార్యాలయంలో అధికారులు కలవవచ్చునని, ఈ నెల 15 నుండి 17 హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు దర్శి ఆర్.ఓ.యం.వి.ఎస్.లోకేశ్వరరావు తెలిపారు. దర్శి తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులతో ఆర్ఓ శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల సందర్భంగా ఫారం-1ని ప్రభుత్వ మండల కార్యాలయంలో ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి వలసల పర్వం



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని గంగదేవిపల్లి గ్రామానికి చెందిన బోరిగొర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వంద మంది ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు నూకసాని బాలాజీ దర్శి నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు సమక్షంలో వైసీపీని వీడి టిడిపిలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు, అక్కయ్య, గురువిష్ణు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని పడమర లక్ష్మీపురం గ్రామంలో మండల నాయకులు వీరప్పనేని వెంకన్న చౌదరి, గ్రామ సర్పంచ్ వల్లపనేని ఆదినారాయణ అధ్యక్షతన దర్శి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో వైసీపీని వీడి టిడిపిలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి నారాయణమ్మ, సింగంనేని హనుమంతు, వైకే చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఎం ఓడల తీవ్రత పెరిగి ప్రజలు ఇబ్బందులకు గురవుతు న్నారని నేటి నుండి చలివే ంద్రాలు ప్రారం భించాలని హు టాహుటిన సమయం కేటా యిం ఓచుకొని మరి బాపట్ల పట్టణంలోని ఐదు ప్రాంతాలు చలివేంద్రాల కేంద్రాలను ప్రారంభించిన మున్సిపల్ కమి షనర్ బి శ్రీకాంత్, డి ఇ శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

# 18న నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని గంగదేవిపల్లి నరసింహనాయుడుపాలెం వెంకటాపురం సంగాపురం ఇండ్ల చెరువు భూమనపల్లి తదితర గ్రామాల నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్సిపి అభిమానులతో దర్శి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల దీవెనలతో జగనన్న ఆశీస్సులతో ఈ నెల 18వ తారీఖున దర్శి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయుచున్నానని ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సాయంత్రం మండలంలోని రుద్ర సముద్రం గ్రామంలో మన ఊరికి మనసు ఉన్న కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్శి నియోజక వర్గంలో గత 20 సంవత్సరాల నుంచి బూచేపల్లి కుటుంబం ప్రజాసేవలో నిమగ్నమైందని మా కుటుంబం మీద నమ్మకంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దర్శి ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి అవకాశం కల్పించారన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో దర్శి ఎమ్మెల్యేగా నన్ను ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి కాపా రమణారెడ్డి, ఎంపీపీ బోరిగొర్ల ఉషా మురళి, మండల మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి వల్లపునేని వీరయ్య చౌదరి, ఆది సుబ్బారావు, దుగ్గెంపూడి నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, కాలూరి అజయ్, రమణ, తమ్మినేని సుబ్బారెడ్డి, ఐలూరి శ్రీనివాస్ రెడ్డి, విప్పర్ల మల్లయ్య, అయినోలు వెంకట్రావు, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, గుంటూరు పోలయ్య, గొంగటి శ్రీకాంత్ రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకుందాం: డీఎస్పీ



కొమరోలు, మేజర్‌న్యూస్: ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునే దానికి ప్రజలంతా సహకరించి సమయమనం పాటించాలని డిఎస్పి యం.బాలసుందరం శనివారం నాడు కొమరోలు ఆంజనేయ దేవాలయ కూడలిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ బాలసుందరం సిబ్బందితో కలిసి ప్రధాన రహదారుల వెంట పోలీసు కవాతు నిర్వహించడం జరిగింది. అనంతరం కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునే దానికి ప్రజలంతా సహకరించాలని, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినట్లయితే నిర్ధాక్షిణ్యంగా, నిష్పక్షపాతంగా కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం కూడా జరిగింది. ఎన్నికలకు ముందు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ఘర్షణ వాతావరణానికి అవకాశం ఇవ్వకుండా ఉండాలని, ఒకవేళ ఘర్షణలు జరిగితే బైండోవర్ కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైనా మద్యం కానీ డబ్బు కానీ పంపిణీ జరిగితే వెంటనే ఎన్నికల కమిషన్ ఏర్పాటుచేసిన విజిల్ యాప్ ద్వారా కంప్లైంటు నమోదు చేయవచ్చని, అటువంటి ఫిర్యాదులను వెంటనే సంఘటన స్థలానికి వచ్చి వాటి నివారించి వారిపై కేసు నమోదు చేయడం కూడా జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో సిఐ దాసరి ప్రసాద్, ఎస్సై మధుసూదన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## 2024లో మళ్లీ జగన్మోహన్ రెడ్డే సీఎం: మంత్రి ఆదిమూలపు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం రావడం ఖాయం అంటూ మళ్లీ సీఎం జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు పిలుపునిచ్చారు. శనివారం జరుగుమల్లిలో జరిగిన ఒంగోలు వైయస్సార్ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పరిచయ కార్యక్రమంలో భాగంగా జరుగుమల్లి వైసిపి నాయకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, మంత్రి సురేష్ బాబును గజ పూలదండతో ఘనంగా సత్కరించారు. 2019లో వైసీపీ అధికారం వచ్చిన తర్వాత ఇప్పటివరకు పేద ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలే అవి ప్రజలకు మంచిగా జరిగి ఉంటేనే మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఓటు వేయాలని ఒకవేళ జరగకపోతే అది మీ ఇష్టం అంటూ చెప్పడం ఆలోచించక విషయం అన్నారు. కానీ ఈ ఐదేళ్ల పరిపాలనలో సంక్షేమ పథకాలు అందించిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. 2024లో మళ్లీ మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజవర్గ వైసిపి సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, మండల ఉపాధ్యక్షులు దుంప అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు కే.ప్రశాంత్ రెడ్డి, మండల జేఏసీ కన్వీనర్ టి.రామచంద్రయ్య, మండల వైసీపీ సీనియర్ నాయకుడు పిన్నిక శ్రీనివాసులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాపట్ల అభివృద్ధి కోసం రెండు బటన్ లు నొక్కండి : కోన రఘుపతి



బాపట్లరూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం జిల్లేళ్ళమూడి, జమ్ములపాలెం, నర్సాయపాలెం గ్రామాలలో బాపట్ల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వారికి అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. మహిళలు హారతులు పట్టారు. అభిమానులు పూల వర్షం కురిపించారు. ఇంటింటికి వెళ్లి ఓటును అభ్యర్తించారు. మే 13 న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బాపట్ల వైయస్సార్సీపి అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులైన తమను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరుతూ గ్రామంలో ప్రచార రథం పై రోడ్ షో నిర్వహించారు. అధికారం దక్కిం చుకోవడానికి ప్రజలను మోసం చేస్తూ మాయమాటలు చెప్పే తెలుగుదేశం పార్టీని నమ్మి మోసపోవద్దని వైయస్సా ర్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి ప్రజలను కోరారు.ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ గడిచిన ఐదేండ్లలో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విదంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ విప్లవం నడిచిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన కార్యక్రమాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని చెప్పారు. స్కూలుకు వెళ్లే చిన్న పిల్లల నుంచి పండు ముసలి వాళ్ళ వరకు లబ్దిని చేకూర్చారని వెల్లడి ంచారు. ఇటువంటి సంక్షేమ పాలన ఇలాగే కొనసాగలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఎందుకంటే గతంలో చంద్రబాబు నాయుడు రాక్షస పాలన చూశామని ప్రజలకు ఏ మంచి చేయకపోగా రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకు తిన్నారని ఆరోపిం చారు. మళ్ళీ అలాంటి రాక్షస పాలన మనకు వద్దన్నారు. ప్రజలు కూడా విజ్ఞతతో ఆలోచించి సీఎం జగన్ సంక్షేమ పాలనకు అండగా నిలవాలని, బాపట్ల అభివృద్ధికి వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలో ని ప్రజాప్రతినిధులు, వైయస్సార్సీపి నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చాకలపాలెంలో బిఎన్ ప్రచారం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని రామ్ నగరంలో చాకలపాలెంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటి ఇంటికి బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వసంత నవరాత్రి పూజలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన భట్టిప్రోలులోనున్న శుక్ర వారోత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో తొమ్మిది రోజులు శ్రీరామ మరియు శ్రీలలిత సహస్రనామ పారాయణ కార్యక్రమం, వసంత నవరాత్రి పూజలు నిర్వహిస్తున్న ట్లు ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణ కుమారి తెలిపారు. ఐదవ రోజైన శనివారం తూనుగుంట్ల ఈశ్వరుడు-సుధారాణి దంపతుల గృహంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఋతువులలో వసంత రుతువు చాలా విశేషమైనదని,కృష్ణ పరమాత్మ తనకి ప్రీతికరమైన రుతువు అని గీతలో తెలియజేశార న్నారు. శ్రీరామచంద్ర మూర్తిని ఈ వసంత నవరాత్రులు తొమ్మిది రోజులు కూడా విశేషమైన పూజలు మరియు ఆధ్యాత్మిక ఉపన్యాసాలు అనేక ప్రదేశాల్లో మానవాళికి అందించడానికి రామాయణం గురించి తెలియజేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో తూనుగుంట్ల మానసలక్ష్మి,నాగమణి,ఇందిరా, కన్యాకు మారి, హేమలత,శశికళ,బూ ర్లె కన్య,మద్దుల నళిని,తూనుగుంట్ల శ్రీవాణి,బూర్లె హేమ పద్మ,యెండూరి సూర్యప్రభ పలువురు మహిళా మాతలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారని. అరుణ కుమారి తెలిపారు.

## వివాహ వేడుకల్లో టిడిపి శ్రేణులు

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చల్లారెడ్డి పాలెం గ్రామస్తులు ఆతిన వెంకట్రావు కుమారుడు వివాహ వేడుకకు చీరాల నియోజకవర్గ ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య పెద్ద కుమారుడు గౌరీ అమర్నాథ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గంజి పురుషోత్తం, గవినివెంకటేశ్వర్లు, గవిని పోతురాజు జంగిలి రాముడు, బుర్ల వెంకటేష్, తదితరపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిఎస్పీలోకి దాసరి నవీన్ కుమార్

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెంకు చెందిన దాసరి నవీన్ కుమార్‌ను సమాజ్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు గొర్రెపాటి రవికుమార్, కాటి మార్కు ఆధ్వర్యంలో పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈయన గతంలో వేటపాలెం మండలంలో దేశాయిపేట వన్ లో వైయస్సార్సీపి కాంగ్రెస్ ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేశారు. సామాజిక కార్యక్రమాలలో ముందుండి చురుకుగా పాల్గొంటారని, దాసరి నవీన్ కుమార్ చేరికతో పార్టీకి బలం చేకూరిందని ఆ పార్టీ నాయకులు అన్నారు. రాబోయే ఎన్నికలలో బహుజన పార్టీ తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొని పార్టీ గెలుపుకై కృషి చేస్తామని వారన్నారు. పార్టీకి నా వంతు కృషిగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని దాసరి నవీన్ కుమార్ అన్నారు.



## పోలేరమ్మ మహా కుంభాభిషేక మహోత్సవంలో కేపీ దంపతులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ దేవాలయాల కమిటి ఆధ్వర్యంలో గిద్దలూరు మండలం క్రిష్ణంశెట్టి పల్లె గ్రామంలో శత రుద్రీయ, శత చండీ యాగ పూర్వక 'శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ' మహా కుంభాభిషేక మహోత్సవంలో గిద్దలూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి, వారి సతీమణి కల్పన రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



## టిడిపి తీర్థం పుచ్చుకున్న 15 వైసిపి కుటుంబాలు

పొదిలి,మేజర్‌న్యూస్: టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి,మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి,ఆయన తనయుడు కందుల విగ్నేష్‌రెడ్డిల సమక్షంలో మండలంలోని ఏలూరు పంచాయతీ పరిధిలోని సల్లూరు గ్రామానికి చెందిన 15 వైసిపి కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వీరికి పార్టీ కండువాలు కప్పి మాగుంట రాఘవరెడ్డి,కందుల నారాయణరెడ్డిలు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.రానున్న ఎన్నికల్లో కష్టపడి పనిచేసి టిడిపిని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేయాలని వారు కోరారు.కార్యక్రమంలో మండల,పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వరరెడ్డికి కరణం బలరాం నివాళి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి దోగి వెంకటేశ్వరరెడ్డికి ఘన నివాళి అర్పించారు. మండలంలోని వాడరేవు గ్రామానికి చెందిన నాయకుడు దోగి బ్రహ్మానందరెడ్డి సోదరుడు అయిన దోగి వెంకటేశ్వరరెడ్డి మరణించిన విషయం తెలుసుకున్న కరణం బలరాం శనివారం వాడరేవు గ్రామానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరెడ్డి పార్థీవ దేహానికి



పూలమాల వేసి, ఘన నివాళి అరిపంచారు. అనంతరం బ్రహ్మానందరెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవిని శ్రీనివాసరావు, ఆసాది అంకాలరెడ్డి, అక్కల శ్రీనివాసరెడ్డి, మచ్చ సువార్త తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా టాపర్‌గా బిబిహెచ్ కాలేజ్ విద్యార్థిని

వేటపాలెం, మేజర్‌న్యూస్: ఏపీ ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో బాపట్ల జిల్లా వేటపాలెం స్థానిక బండ్లబాపయ్య హిందూ జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచారని బిబిహెచ్ విద్యాసంస్థల మేనేజ్మెంట్ విద్యార్థులను అభినందించింది. సీనియర్ ఎంపీసీ విభాగం నుండి టీ.ప్రవల్లిక 1000 మార్కులకు గాను 988 మార్కులతో బాపట్ల జిల్లా స్థాయిలో మొదటి స్థానము రాష్ట్రస్థాయిలో 4వ స్థానంలో నిలిచింది. ఎం.యమునశ్రీ 966, ఎం.శ్రావ్యశ్రీ లక్ష్మి 956 మార్కులు సాధించారు. అదే విధంగా జూనియర్ ఎంపీసీ విభాగం నుండి వి.లేఖన 470 మార్కులకు గాను 458 మార్కులు, ఎస్‌డి సుభాని 458, పి.సంతోష్ కుమార్ 457, బి.ఆదిత్య శ్రీలక్ష్మి 456, ఎస్-ఎస్‌వీఎస్ దత్త కుమార్ 453, జి.సాయి సాత్విక్ 452, ఆర్.నాగేంద్రబాబు 452 మార్కుల సాధించారు. ఈ సందర్భంగా బండ్ల బాపయ్య హిందూ



జూనియర్ కాలేజీలో నిర్వహించిన అభినందన సభలో సంస్థ మేనేజ్మెంట్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించి, బాపట్ల జిల్లాలోనే మా విద్యార్థులు అగ్ర భాగాన నిలిచారు. ఉత్తీర్ణత పొందడంతోపాటు ఉత్తమ ఫలితాలు సాధించిన మా విద్యా ర్థులకు, సులభ పద్ధతిలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించి సహకరించిన అధ్యాపక సిబ్బందికి కాలేజీ యాజమాన్యం తరపున ధన్యవాదాలు తెలుపు తున్నామని బిబిహెచ్ విద్యాసంస్థల ప్రెసిడెంట్ బండ్ల అంకయ్య అన్నారు. జిల్లాలో కార్పొరేట్ కాలేజీలకు దీటుగా మన కళాశాల ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కోడూరి ఏకాంబరేశ్వర బాబు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ లేళ్ళ కృష్ణమూర్తి, సల్లా వాసుదేవరావు, నిత్యాన్నదాత గొల్లపూడి సీతారాం, విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.

## జోరుగా వైయస్ఆర్‌సిపి ప్రచారం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఒకటవ వార్డులో ఆర్డి రామకృష్ణ ఆధ్వర్యంలో జోరుగా సాగుతున్న వైసిపి ఎన్నికల ప్రచారం. ఈ ప్రచారంలో భాగంగా గిద్దలూరు వైఎస్ఆర్సిపి అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సోదరి ఇంటింటికి ప్రచారం సాగించారు. వార్డులో ప్రతి గడపలో ప్రజల నుంచి విశేష స్పందన. ఈ సందర్భంగా వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరిస్తూ దేశ చరిత్రలోనే కుల మతాలకతీతంగా పార్టీలకతీతంగా 100కు 100శాతం సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని మరల మరిన్ని సంక్షేమ పథకాలు అందాలన్నా రాష్ట్రం అభివృద్ధి పథంలోకి వెళ్లాలంటే ప్రతి పేదవాడు చిరునవ్వుతో ఉండాలంటే ఒక్క వైఎస్ జగన్మోహన్ రెడ్డికే, ప్రతి ఒక్క కుటుంబంలో లబ్ధి పొందింది. అందరికీ మంచి జరిగింది కాబట్టి ఆలోచించి మే 13వ తేదీ ఎన్నికలలో గిద్దలూరు వైఎస్ఆర్సిపి అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు.



### అన్నా గెలుపుకోసం అన్నా కోడలు

## అనూష విస్తృత ప్రచారం

పొదిలి,మేజర్‌న్యూస్: మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు గెలుపుకోసం శనివారం అన్నా కృష్ణచైతన్య సతీమణి అన్నా అనూష నగర పంచాయతీ పరిధిలోని 11వ వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.వైకాపా ఐదేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు.ప్రజలకు సంక్షేమ పథకాలు ఎధావిదిగా కొనసాగాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరోమారు అధికారంలోకి రావాలన్నారు.తన మామ అన్నా రాంబాబును గెలిపించాలని అభ్యర్థించారు.అన్నా



రాంబాబు గెలుపు మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి మలుపని చెప్పారు.తొలుత స్థానిక విశ్వనాథపురంలోని ఆంజనేయస్వామి ఆలయంలో అన్నా కృష్ణచైతన్య ఆయన సతీమణి అన్నా అనుషాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో నగర పంచాయతీ వైకాపా కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం,మహిళా నాయకులు దోర్నాల వరలక్ష్మమ్మ,వాకా రమాదేవి,మెట్టు రమణమ్మ,తాతా లక్ష్మి సింధూరి,గుంటూరి అనురాధ,కొత్తూరి ప్రసన్న,తాత సుభాషిణి,మాధవి,తాతా హరిత,కొండా రాధ,కొండా జ్యోతి,భూమా పద్మావతి,మాజీ ఎంపిటిసి షేక్ గౌసియాబేగం,మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి,జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి,మాదాలవారిపాలెం సొసైటి అధ్యక్షులు ఆనికాళ్ళ ఈశ్వరరెడ్డి,మాజీ శివాలయం ఛైర్మన్ కంకణాల రమేష్,ఆర్యవైశ్య సంఘం నాయకులు తాతా సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య నాయకులతో కరణం బలరాం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: మండలంలోని కావూరివారిపాలెం గ్రామ ముఖ్య నాయకులతో శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి శనివారం వారి వారి



నివాస గృహాలలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కరణం బలరాం మాట్లాడుతూ నాయకుల ఆహ్వానం మేరకు వారు కలుసుకున్నానని, వారందరికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని, ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబును గెలిపించా లని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గవిని శ్రీనివాసరావు, ఆసాది అంకాలరెడ్డి, మేడిబోయిన రత్నారెడ్డి, కావూరి రమణారెడ్డి, కావూరి యల్లమందారెడ్డి, పిట్టు నాగిరెడ్డి, దొరబండ సురేష్, పోలిబోయిన అంకిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని పునః నిర్మాణం చేసుకుందాం

చీరాల, మేజర్‌న్యూస్: ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించుకుని నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుని రాష్ట్రాన్ని పునః నిర్మాణం చేసు కుందామని బెంగుళూరు టిడిపి ఫోరం బీటీఎఫ్ ప్రతినిధులు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం స్థానిక కామధేను కాంప్లెక్సులో ఎన్డీఏ అభ్యర్థులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీటీఎఫ్ ప్రతినిధులు మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్యను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత యం గౌరీ అమర్నాథ్, నరాల తిరుపతి రాయుడు, కర్పూరపు సుబ్బలక్ష్మి, మోమన్‌గౌడ్, సుబ్రమణ్యం తదితరులున్నారు.



## చంద్రబాబును సీఎంగా గెలిపించుకుందాం

చీరాల, మేజర్‌న్యూస్: ఉమ్మడి కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుందామని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య పిలుపునిచ్చారు. స్థానిక



ముంతావారి సెంటర్‌లో శనివారం భవన నిర్మాణ కార్మికులతో సమావేశమై ఉమ్మడి కూటమి అభ్యర్థి అయిన నన్ను ఎమ్మెల్యేగా, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి అయిన తెన్నేటి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## వైసీపీకి మైనార్టీ సోదరులు భారీ షాక్

### - మాగుంట, ముత్తుముల సమక్షంలో 250 మైనార్టీ కుటుంబాలు చేరిక

కంభం, మేజర్‌న్యూస్: మండలంలో వైసీపీకి మైనార్టీ సోదరులు భారీ షాక్ ఇచ్చారు. కంభం పట్టణంలో గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డి





కుమారుడు రాఘవ రెడ్డి సమక్షంలో పట్టణానికి చెందిన మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ కీ.శే సయ్యద్ నజీర్ కుమారుడు సయ్యద్ రఫీ ఆధ్వర్యంలో 250 మైనార్టీ కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికీ మాగుంట రాఘవరెడ్డి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కంభం పట్టణంలో మైనార్టీ సోదరులంతా గిద్దలూరు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టీడీపీలో ఉస్మాన్, సయ్యుం, అన్వర్, జావీద్, వసిమ్, అక్రమ్,ఇమ్రాన్, మస్తాన్, బాబా, మొహమ్మద్, సురేష్, నాగార్జున్, ఖాసీ, రమణ, బాషా, సంజీవ్ రావు, వంశీ, శామ్, విక్కీ, రంగనాయకులు, లింగయ్య, సుబ్రహ్మణ్యం, బి.రమణ, షైక్ ఖాసీం వలీ, కృష్ణారెడ్డి, రమణ, శ్రీను, ఏ.రమణ, సయ్యద్ దిలవర్, బక్షు, గౌస్, షేక్ ముక్తార్, షేక్ యాసీన్, అబ్దుల్ ఖాదర్, హుస్సన్, రసూల్, షేక్ జాకీర్, షేక్ రఫీ, షేక్ మజీద్, ఇస్మాయిల్, షేక్ నజీర్, షేక్ హినాయతుల, పఠాన్ షేర్ ఖాన్, వెంకటేశ్వర్లు, రంగయ్య, ప్రశాంత్ కుమార్, గడ్డం వెంకట రంగసాయి, మైనార్టీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదరణతో ఎంఎం కొండయ్య ప్రచారం

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య ఎన్నికల ప్రచారంలో ప్రజాధరణతో దూసుకెళ్తున్నారు. స్థానిక



మహాత్మ గాంధీ క్లాత్ మార్కెట్‌లో శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి దుకాణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య దుకాణదారులకు, వినియోగదారులకు ఉమ్మడి కూటమి మ్యానిఫోస్టో గురించి వివరించి చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించు కుందామని అన్నారు. అదే విధంగా ఎమ్మెల్యేగా నన్ను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి, జనసేన, బీజేపీ నామకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే పరీక్ష నైపుణ్యాన్ని పెంపొందిస్తుంది

చీరాల, మేజర్ న్యూస్: నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి అభ్యసన సాధన సర్వే పరీక్ష విద్యార్థుల స్థాయి నైపుణ్యాన్ని పెంపొందిస్తుందని మండల విద్యాశాఖాధికారి మల్లెల సుబ్రమణ్యేశ్వరరావు అన్నారు. స్థానిక ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్లో శనివారం డివిజన్ స్థాయి 13 మండలాల సీఆర్పీలకు, ఫీల్డ్ ఇన్విజిలేటర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో సుబ్రమణ్యేశ్వరరావు మాట్లాడుతూ అభ్యసన సాధన సర్వే పరీక్ష 4వ తరగతి విద్యార్థులకు నిర్వస్తామని, ఆంగ్లము, గణితం, తెలుగు పాఠ్యాంశాలకు సంబంధించి ఈ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఏదైనా రెండు పరీక్షలు కలిసి ఉంటాయని, ఉదయం 9గంటల నుంచి 10.30గంటల వరకు ఒక పరీక్ష తరువాత 10.45గంటల నుంచి 12.15 గంటలకు రెండో పరీక్ష నిర్వహిస్తామని అన్నారు. ఫీల్డ్ ఇన్విజిలేటర్లు పరీక్ష జరిగే పాఠశాలకు 8గంటల కల్లా చేరుకుని విద్యార్థు లకు అవసరమైన సూచనలు, సలహాలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణాధికారిగా పవని భానుచంద్రమూర్తి మాస్టారు వ్యవహరిస్తారని, ప్రధానోపాధ్యాయుడు బి సాల్మన్‌రాజు, డివిజన్ పరిధిలో ఉన్న 13 మండలాల సీఆర్పీలు, బోధనా మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి పథకాలు సంక్షేమానికి బాటలు

### - సూపర్ సిక్స్ పథకాల ప్రచారంలో నాయకులు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నాయకత్వంలో టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమా భివృద్ధికి బాటలు వేస్తున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, నాయకులు అన్నారు. టీడీపీ అధిష్ఠానం పిలుపుమేరకు కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనర సింహారెడ్డి ఆదేశాలతో ప్రజాసంక్షేమానికి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మన బోయిన వెంగయ్య ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అయ్యలూరి వారిపల్లె, రేగులచెలక పంచాయతీలలో విస్తృత ప్రచారంచేపట్టారు. ఈసందర్భంగా ఆయా గ్రామాలలో టిడిపి జనసేన బిజెపి నాయకులు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలు చదువుకునే పిల్లల ప్రతివిద్యార్థికి తల్లులకు తల్లికివందనం కింద 15వేలు, సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, రైతులకు ఆర్థికసాయం కింద సంవత్సరానికి 20వేలు, ప్రతిమహిళకు నెలకు 15వందలు, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, నిరుద్యోగ యువతకు నెలకు 3వేలు నిరుద్యోగభృతి లేదా ఉద్యోగవకాశాలు ఇవ్వనున్నట్లు అదేవిధంగా వివిధ వర్గాల ప్రజల ఆర్థిక సంక్షేమాభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయనున్నట్లు రాష్ట్రంలో రామరాజ్యం స్థాపనకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటానికి టీడీపీ యంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్రంలో అవినీతి దోపిడీ ఆరాచక మాఫియాల వైసీపీ ప్రభుత్వానికీ చరమగీతం పాడాలని ప్రజాసంక్షేమం రాష్ట్రాభివృద్ధి టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వంతో సాధ్యమని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య,మండల తెలుగుయువత అధ్యక్షుడు,రేగులచెలక సర్పంచ్ బత్తుల కె.రమణయ్య(వెంకీ), క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, మండల సీనియర్ నాయకులు బొబ్బూరి రమేష్, కామనబోయిన వెంకటస్వామి(సర్పంచ్), తోట చిన్నా, కుక్కా తిరపతయ్య, జి.రామచంద్రారెడ్డి, తోట రామయ్య, సిహెచ్ శ్రీనివాసులు, పాడే పెంచలయ్య,తులాబందుల ఈశ్వరయ్య, పోకల మాల్యాద్రి, బి.వెంకటాద్రి, షేక్ నాయబ్ రసూల్ బ్రదర్స్, వి.సుబ్బారాయుడు, బి.వెంకటరామయ్య, మండల టిడిపి బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# బీసీల పక్షపాతి టిడిపి

### - మే 13న జరుగు ఎన్నికల్లో ఎన్డీయే విజయం తథ్యం
### - జయహో బిసి సదస్సులో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం





వినుకొండ, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అణగారిన వర్గాలుగా ఉన్న బలహీన వర్గాలకు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అత్యధిక ప్రాధాన్యతనిచ్చి సమాజంలో వారికి ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చిన పార్టీ టిడిపి అని ఆ పార్టీ రాష్ట్ర పరిశీలకులు, ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం అన్నారు. నియోజక వర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జీవి ఆంజనేయులు ఆధ్వర్యంలో జయహో బీసీ సదస్సు శుక్రవారం వినుకొండ పట్టణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసనాల మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో మొట్ట మొదటిసారిగా 33శాతం బీసీలకు రిజర్వేషన్లను కల్పించి పంచాయతీ సర్పంచులుగా, ఎంపీపి లుగా, జిల్లా పరిషత్తు సభ్యులుగా, జిల్లా పరిషత్ చైర్మన్‌లుగా రాజకీయంగా ఉన్నత స్థాయి కల్పించిన మహానేత స్వర్గీయ ఎన్టీ రామారావు అని అన్నారు. మే 13న జరుగు ఎన్నికల్లో రాష్ట్రంలో, అటు కేంద్రంలో ఎన్‌డిఎ కూటమి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్ లకు నెలకు రూ.10వేలు, పెన్షన్ రూ4.వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, రాష్ట్రంలో మహిళలందరికీ నెలకు రూ.1,500లు, ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు, తల్లి వందనం - ఒక్కో బిడ్డకు రూ.15 వేలు, 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే రైతులకు ఏటా రూ.20 వేలు, మెగా డిఎస్‌సి, నిరుద్యోగ సమస్యను పరిష్కరిం చేందుకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించ నున్నట్లు ఆయన తెలిపారు. మొట్ట మొదటి నుండి టిడిపి అట్టడుగు వర్గాల సంక్షేమమే ధ్యేయంగా, ముఖ్యంగా బీసీల పక్షపాతిగా ఉంటూ వచ్చిందని, ఎన్టీఆర్ ఆశ యాలే చంద్రబాబు లక్ష్యాలుగా పని చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఆయా బిసి కార్పొరేషన్ అధ్యక్షులకు, డైరెక్టర్లకు వారి ఆఫీసు ఎక్కడుందో నేటికీ తెలియదని విమర్శించారు. కేవలం రాజకీయంగా లబ్ధి పొందేందుకు, ఓట్ల కోసం మాత్రమే జగన్మోహన్ రెడ్డి బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని విమర్శించారు. గత టిడిపి హయాంలో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అత్యంత కీలకమైన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవిని బీసీ వర్గానికి చెందిన పుట్ట సుధాకర్ యాదవ్‌కు కట్టబెట్టడం జరిగిందని అన్నారు. అంతే కాకుండా మంత్రివర్గంలో అత్యంత కీలకమైన శాఖలు అప్పజెప్పి బీసీలకు స్వేచ్ఛను అందించిన పార్టీ టిడిపి అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన అన్ని వర్గాల ప్రజలు చంద్రబాబు వైపు చూస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమని శాసనాల ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, వినుకొండ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి జీవి ఆంజనేయులు, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నుకసాని బాలాజీ, ఎమ్మెల్సీలు జాంగా కృష్ణమూర్తి, దువ్వరపు రామారావు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళుతున్న గీత-సుధారాణి



చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు సతీమణి కరణం గీత మరియు సోదరి గోరంట్ల సుధారాణి జనాదరణతో ప్రచారంలో దూసుకెళ్తున్నారు. స్థానిక 29వ వార్డులో శనివారం కరణం వెంకటేష్‌బాబు సతీమణి, సోదరి గోరంట్ల సుధారాణిలు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబును, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లెల లలితా రాజశేఖర్, గొర్రెముచ్చు సోని, గట్టు జగదీష్, గొర్రెముచ్చు రాజేష్, మల్లెల మేరి, గోలి స్వాతి, ఈసర్ల సుజాత, షేక్ ఫాతిమ, కోడూరి నాగజ్యోతి, శీలం వెంకటేశ్వరమ్మ, ఆకురాతి సంకీర్తన తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి పరిపాలన కోసం ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు



కందుకూరు, మేజర్‌న్యూస్: రానున్న ఐదేళ్లలో కందుకూరు నియోజకవర్గం తో పాటు నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల రూపురేఖలు మారుస్తామని, ప్రజలకు అత్యంత ప్రయోజనం చేకూరేలా అభివృద్ధి చేసి చూపిస్తామని వైఎస్సార్సీపీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. పార్టీ స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూధన్ యాదవ్, పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్ తో కలిసి శనివారం కందుకూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడు రోజులుగా కందుకూరు నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో పర్యటించిన తాము ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన గుర్తించామని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమం, సుపరిపాలనే అందుకు కారణమని అన్నారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చేస్తే తమ లక్ష్యం 175 కి 175 సీట్లు తప్పన సాధిస్తామని అనిపిస్తోందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి రెండోసారి పరిపాలన కోసం ప్రజలంతా ఆశతో ఎదురు చూస్తున్నారని అన్నారు. కందుకూరులో వైఎస్సార్సీపీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని అన్నారు. ఎమ్మెల్యేగా బుర్రా మధుసూధన్ యాదవ్ , ఎంపీగా తానూ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ,జెసిఎస్ కో ఆర్డినేటర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ కేంద్రాన్ని సందర్శించిన మాగుంట చందన



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం దొనకొండలో మాగుంట చారిటబుల్ ట్రస్ట్, సింగర్ కంపెనీ ఆధ్వర్యంలో మాగుంట అభిమానులు నడుపుతున్న ఉచిత కుట్టు మెషిన్ శిక్షణా కేంద్రాన్ని శనివారం యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి సతీమణి చందన సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకుంటున్న మహిళలతో కొద్ది సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరి బ్రహ్మయ్య, కోటయ్య, పలువురు మహిళలు పాల్గొన్నారు.

# సమన్వయంగా పనిచేయండి

## - వైసిపి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి







టంగుటూరు, మేజర్‌న్యూస్: కొండపిలో బలంగా ఉన్న పార్టీని పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయం లేకపోవడంతో గత పది సంవత్సరాలుగా పార్టీ అభ్యర్థి ఓడిపోతూ చేతులారా చేజార్చుకున్నారని ఒంగోలు పార్లమెంటు వైకాపా అభ్యర్థి, చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన టంగుటూరులో శనివారం జరిగిన వైకాపా మండల నాయకుల, కార్యకర్తల పరిచయం కార్యక్రమంలో మంత్రి సురేష్‌తో పాటు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కొండేపి నియోజకవర్గంలో వైకాపా పార్టీకి గెలిచే సత్తా ఉన్నప్పటికీ నాయకుల సమన్వయ లోపం వలన గత పది సంవత్సరాలుగా పార్టీ ఓడిపోతూ కార్యకర్తలు పని చేయించుకోలేక ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో పనిచేసి మంత్రి సురేష్‌ని గెలిపించుకుని నియోజకవర్గంలో కాలర్ ఎగరేసే వారిగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జగనన్న తనకు ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించారని తాను మీ మధ్య ఉండి నివాసం ఏర్పరచుకొని ఎంపీగా కాకుండా, ఒక సర్పంచిగా, వార్డు సభ్యుడుగా మీ మధ్య ఉంటానని తెలిపారు. తాను రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో మూడు తరాలుగా వారితో కలిసి పనిచేసే నని తెలిపారు. తాను చంద్రగిరి నియోజకవర్గంలో 972 కోట్లతో 5096 అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. తనను, మంత్రి సురేష్‌ను గెలిపిస్తే కొండేపి నియోజకవర్గం ఎలా అభివృద్ధి చెందదో చేసి చూపిస్తామని తెలిపారు. కొండేపి నియోజకవర్గంలో పార్టీ ఓడలేదని, నాయకుల సమన్వయ లోపమే ఓడిపోతున్నామని ఇకమీదట అలాగా జరగకుండా ప్రతి నాయకుడు, కార్యకర్త కలసి పనిచేసే పార్టీని గెలిపించి తీరాలన్నారు. పార్టీ నాయకుల సమన్వయ లోపంతో పార్టీ అభ్యర్థి ఓడిపోయి టిడిపి అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలవడంతో శాసనసభలో ముఖ్యమంత్రి జగన్ అన్న ను నోటితో చెప్పలేని విధంగా దూషించారని తెలిపారు. ఈసారి కూడా మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి అవుతారని అందులో ఎలాంటి సందేహం లేదన్నారు, రానున్న ఎన్నికలలో కొండేపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి సురేష్‌ను, తనను ఎంపీ అభ్యర్థిగా గెలిపించినట్లయితే నియోజకవర్గంలోని పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటామని, ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా తాము ఎల్లవేళలా అందుబాటులో ఉండి మీకు సంతోషం కలిగేలాగా చూసుకుంటావని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మంత్రి ఆదిమూలం సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న తనకు కొండేపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చి పంపించినందున తాను మీ మధ్య ఉండి మీలో ఒకడిగా ఉంటానని తెలిపారు. గత పది సంవత్సరాలుగా కొండపిలో పార్టీ ఓడిపోతూ నియోజకవర్గ అభివృద్ధికి ఆటంకంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రజల కోసం జగనన్న ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలాగా కృషి చేస్తున్నారని తెలిపారు. కొండపి నియోజకవర్గంలో వైకాపాకు గెలిచే సత్తా ఉన్నప్పటికీ నాయకులు ఎందుకునో దానిని అర్థం చేసుకోకుండా, పార్టీ అపజయానికి కారకలవుతున్నారని తెలిపారు. పార్టీలో చిన్న చిన్న బేధాలు ఉన్నప్పటికీ రానున్న ఎన్నికలలో వాటిని పక్కనపెట్టి పార్టీ విజయాన్ని కృషి చేసి తనను కొండేపి ఎమ్మెల్యేగా, భాస్కర రెడ్డిని ఒంగోలు పార్లమెంటు సభ్యుడిగా గెలిపించుకొని కొండేపి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దాం అన్నారు. రానున్న ఎన్నికలలో కొండపిలో తాను గెలవడం ఖాయమని మంత్రి సురేష్ జోష్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మామిడి రైతులకు లబ్ధి చేకూర్చే చర్యలు తీసుకుంటా

### - మామిడి రైతులతో ముఖాముఖిలో విజయసాయిరెడ్డి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: నెల్లూరు పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాలలోని మామిడి రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి విజయ సాయిరెడ్డి తెలిపారు.ఉలవపాడు సమీపంలోని శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి ఆలయం ప్రక్కన మామిడి తోటలో మామిడి రైతుల ఆత్మీయ సమ్మేళనంలో నెల్లూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి విజయ సాయిరెడ్డి, కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్, ఎంపి మోపిదేవి వెంకట రమణ, వైఎస్ఆర్‌సిపి ఎస్సి విభాగ అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్ రావు మామిడి రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు.ఉలవ పాడు పరిసర ప్రాంతాల్లో ఎంత మామిడి పంట విస్తరణ ఉంది. సీజన్‌లో ఎంత మొత్తంలో ఉత్పత్తి జరుగు తుంది, ఏపి ప్రాంతాలకు ఎగుమతులు జరుగు తున్నాయి. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను విజయ సాయిరెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి రైతులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. మామిడి సాగుచేసే రైతులందరినీ సంఘటితం చేసి ఒక సొసైటీ ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో నడిచే విధంగా మామిడి ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. దీని ద్వారా రైతులకు మేలు జరుగుతుందని, మామిడి పరిశోధన కేంద్రం యూనిట్‌ను ఉలవపాడు ప్రాంతంలో ఏర్పాటుకు ప్రయత్నం చేస్తానన్నారు.

## ఉగ్ర సమక్షంలో మాజీసర్పంచ్ సహా పలువురు టిడిపిలో చేరిక



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కె.అగ్రహారం పంచాయతీ మాజీసర్పంచ్ టి.వి.సుబ్బారెడ్డి సహా 14 కుటుంబాలు కనిగిరి టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. శనివారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు జరిగిన కార్యక్రమంలో టిడిపిలో చేరిన మాజీసర్పంచ్ సుబ్బారెడ్డి సహా పలువురికి ఉగ్ర కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నాయకత్వంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం ఖాయమని రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న టిడిపిపై నమ్మకంతో వైసీపీ నుండి టీడీపీలో చేరుతున్నారని రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపు లక్ష్యంగా సమన్వయంగా నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి భారీఆధిక్యతతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి టిపి అల్లూరయ్య, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, జి.వి.రామరాజు, యం.నరసింహారాజు, చావా సుబ్బయ్య, రాము, వి.వెంకటనారాయణ, సుబ్బయ్య, టి.గోపి, పలువురు నాయకులు పాల్గొన్నారు.





## అభివృద్ధి చేసే వారికి ఓటు వేయండి

**- జయహెూ బీసీ సదస్సులో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఉగ్ర**

**- తిరగలదిన్నెలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన 33 కుటుంబాలు**

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఉగ్ర నరసింహారెడ్డి**

పామూరు, మేజర్‌న్యూస్: అభివృద్ధి చేసే వారికే రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తిరగలదిన్నె గ్రామంలో జయహెూ బిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోరుకునే వారంతా వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా 33 కుటుంబాలు వైసీపీ వీడి టిడిపిలో చేరారు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోరుబోయిన గంగరాజు యాదవ్, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు ఆరెకొండ హరి ప్రసాద్, బిసి సెల్ మండల అధ్యక్షులు డేగ నాగరాజు, గ్రామ బూత్ కమిటీ ఇంఛార్జ్ ఆవుల రమణమ్మ, మాజీ సర్పంచ్ మల్లెబోయిన గురు బ్రహ్మం, వంటేరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలకు సర్వం సిద్ధం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గం వెలిగండ్ల మండలంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి ఆవరణంలో మరమ్మత్తులు చేపట్టి రేపు ఈనెల 14వ తేదికి పూర్తిగా సిద్ధమైన అంబేద్కర్ విగ్రహం ఈ వేడుకలకు ప్రజా సంఘాలు ఎంఆర్పిఎస్ అన్ని రాజకీయ పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు శ్రేష్ట పౌండేషన్ వీరు ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం ఉదయం 10 గంటలకు విగ్రహానికి పూలమాలవేసి భారీ ర్యాలీతో ఈ వేడుకలలో ఘనంగా నిర్వహించుకోవడానికి మండల ప్రజలందరూ పాల్గొనాలని ఎమ్మార్పిఎస్ నాయకులు జేపీ రాజు మాదిగ మాదిగ అన్నారు. దీనికి సహకరించిన పెయింటింగ్ ఇప్పించిన టిడిపి నాయకులు మినిగె కాశయ్య శ్రేష్ట ఫౌండేషన్ అధినేత తగరం ఇమ్మానియేల్, వైసీపీ మండల అధ్యక్షుడు వైసీపీ మండల అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి రాయల బాలయ్య యాదవ్ సర్పు రమణయాదవ్ మేస్త్రి కాశయ్యకు తాతపూడి అలెక్స్ తాతపూడి తల్మారావ్ పెయింటర్ నారాయణ అంబేద్కర్ విగ్రహం వద్ద మా వంతు సహకారం అందిస్తామని ముందుకు వచ్చిన వీరందరికీ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తరఫున ఉద్యమాభివందనాలు తెలియజేసుకుంటున్నామని వారన్నారు.



## కూటమికి అధికారం... వైకాపాకు గుణపాఠం

### ఎన్నికల ప్రచారంలో గొట్టిపాటి కమలకిషోర్

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని కె.రాజుపాలెం గ్రామంలో ఉమ్మడి కుటుంబ అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టిన గొట్టిపాటి కమల కిషోర్, ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాగానే చేపట్టబోయే పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు,త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలు టీడీపీ,జనసేన,బీజేపీ కూటమికి అధికారం ఇచ్చి వైకాపాకు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని,జగన్ నిరంకుశ పాలనతో విసిగి పోయిన ప్రజలు వైకాపాను ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నార న్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజలు సంతోషంగా జీవించాలన్నా త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమి విజయం సాధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమన్నారు. స్థానిక టిడిపి,బిజెపి, జనసేన నేతలు, కార్యకర్తలు గొట్టిపాటి అభిమానులు, పాల్గొన్నారు.



# 30రోజులు జాగ్రత్తగా ఉండండి

**కావాలనే టిడిపి శ్రేణులపై వైసిపి దాడులు**

**అందరూ కలిసికట్టుగా పని చేయండి**

**ఒంగోలు గెలుపే లక్ష్యంగా కష్టపడండి**

**ఒంగోలు టిడిపి, జనసేన డివిజన్ల అధ్యక్షులతో దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్: వచ్చే 30 రోజులు జాగ్రత్తగా పని చేయండి, ఒంగోలు గెలుపే లక్ష్యంగా కష్టపడాలని ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. శనివారం ఒంగోలులోని టిడిపి కార్యాలయంలో శనివారం టిడిపి, జనసేన డివిజన్ అధ్యక్షులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి దామ చర్లతో పాటు జిల్లా జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, నగర అధ్యక్షులు, కార్పొరేటర్ మలగా రమేష్, మంత్రి శ్రీను, ఎద్దుశశికాంత్ భూషణ్‌తో పాటు ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ వచ్చే రోజులు అన్నీ కీలకం అన్నారు. బూత్ స్థాయిలో ప్రతీ ఒక్కరూ పర్యటించారు. ప్రతీ ఓటర్‌ను కలిసి సూపర్ సిక్స్ పథకాలపై వివరించారు. పర్యటించే క్రమంలో జాగ్రత్త వహించాలి. కావాలనే అధికార పార్టీ వైసిపి ఘర్షణలకు దిగుతుందన్నారు. అందరూ కలిసి జాగ్రత్తగా పని చేయండి, ఒంగోలు గెలుపే లక్ష్యంగా శ్రమించాలని దామచర్ల పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## తెదేపాలోకి భారీగా చేరికలు

- –రాష్ట్రానికి అభివృద్ధి ప్రదాత చంద్రబాబు
- –నరరూప రాక్షసపాలనను అంతమొందించాలి
- –బీసీలకు అండదండలు తెదేపాతోనే
- –నూకసాని ఆధ్వర్యంలో 100 మంది చేరిక




దర్శి, మేజర్‌న్యూస్: దర్శి టిడిపి క్యాడర్‌లో రోజురోజుకు జోష్ పెరిగిపో తోంది. ఒక వైపు గొట్టిపాటి లక్ష్మి ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడు తుంటే మరో వైపు వందలాది కుటుంబాలు చేరికలతో కదనరంగంలో కార్యకర్తలు నూతన ఉత్తేజంతో దూసుకుపోతున్నారు. దొనకొండ మండలం గంగదేవిపల్లి గ్రామానికి చెందిన బోరిగర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 100 మంది వైకాపా కార్యకర్తలు దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ బి.సి, ఎస్.సి, ఎస్.టి, ముస్లిం మైనార్టీ లకు అండ తెలుగుదేశం పార్టీ అని, ఎన్.డి.ఎ హయాంలో అత్యున్నత పార్లమెంట్ స్పీకర్‌గా జి. ఎం.సి బాలయోగిని చేసిన ఘనత చంద్రబాబుదే అన్నారు. భారత రాష్ట్రపతిగా అబ్దుల్ కలాంను చేసింది తెలుగుదేశం మేనని అన్నారు. కింజరాపు యర్రన్నాయుడును కేంద్రమంత్రిగా చేసింది టిడిపినే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం మంత్రిగా పనిచేస్తున్న ములుగు ఎమెల్యే సీతక్క టిడిపిలో ఎమెల్యేగా పనిచేసారని, ప్రస్తుతం ఎ.పి టిడిపి అధ్యక్షులు, బి.సి నాయకులు అచ్చెన్నాయుడు రాష్ట్ర అధ్యక్షులు, మంత్రిగా చేసింది టిడిపినే అన్నారు. కులాలు, మతాలు, ప్రాంతాలు అన్న బేధం లేకుండా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం పాటుపడే నాయకుడు చంద్రబాబు అన్నారు. బి.సిలకు అండ టిడిపినే అని వైకాపా అధికారం చేపట్టిన నాటిన నుంచి బి.సిలపై దాడులు పెరిగిపోయాయాని, బి.సిలపై దాడులు చేసి వారిపైనే జగన్ ప్రభుత్వం కేసులు పెడుతుందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ అన్నారు. బి.సి.ల పార్టీ టిడిపి అని, వైకాపా ప్రభుత్వం ఆవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చక టిడిపి లో చేరుతున్నారని అన్నారు. ఓటమి భయం తో వైకాపా నాయకులు దాడులు చేస్తున్నారని అన్నారు. అందుకు నిదర్శనం ఒంగోలు జరిగిన దాడి అని బాలాజీ అన్నారు. అదే విధంగా అద్దంకి నియోజకవర్గం లోని సంతమాగులూరు వద్ద టిడిపి ప్రచారరథంపై వైకాపా శ్రేణులు దాడికి పాల్పడ్డారన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు మోడి వెంకటేశ్వర్లు, అక్కయ్య, గురువిష్ణు తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మెజార్టీపై దృష్టి పెట్టండి

### గుండాయిపాలెం, ఉలిచిలో పర్యటించిన దామచర్ల -



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మండలం గుండాయిపాలెం గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు వైస్ సర్పంచ్ అంగా వెంకట్రావు, పెద్దశింగు రామమూర్తి, సుబ్బారావు, సింగూతు సుబ్బారావు, కొక్కిలగడ్డ లక్ష్మినారాయణ, రాటుపల్లి హరిబాబు, కోప్పడ రాములులు ఉలిచి గ్రామానికి చెందిన దాసరి భరత్, చేజర్ల శివలు తెలుగు దేశం పార్టీలోకి చేరారు. వారితో పాటు వారి అనుచరులు, కుటుంబ సభ్యులు సుమారుగా 100 మంది వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి దామచర్ల వారికి పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. ముందుగా గుండాయిపాలెం, ఉలిచి గ్రామాల నందు పర్యటించి రాబోవు ఎలక్షన్స్‌లో మీరందరు కష్టపడి పనిచేసి ఏక్కువ మెజారిటీ వచ్చేలా పనిచేయాలని నాయకులని మరియు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పోలవరపు వెంకటరామయ్య, బొద్దులూరి ఆంజనే యులు, రాయపాటి అజయ్, ముప్పవరపు శ్రీను, సింగూతు ఏడు కొండలు, సింగూతు వెంకటేశ్వర్లు, యర్రంనేని నరసింహారావు, చుంచు సింగయ్య, మండల, గ్రామ కమిటీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యధిక మెజార్టీపై దృష్టి పెట్టండి

**గుండాయిపాలెం, ఉలిచిలో పర్యటించిన దామచర్ల**



ఒంగోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మండలం గుండాయిపాలెం గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు వైస్ సర్పంచ్ అంగా వెంకట్రావు, పెద్దశింగు రామమూర్తి, సుబ్బారావు, సింగూతు సుబ్బారావు, కొక్కిలగడ్డ లక్ష్మి నారాయణ, రాటుపల్లి హరిబాబు, కోప్పడ రాములులు ఉలిచి గ్రామానికి చెందిన దాసరి భరత్, చేజర్ల శివలు తెలుగు దేశం పార్టీలోకి చేరారు. వారితో పాటు వారి అనుచరులు, కుటుంబ సభ్యులు సుమారుగా 100మంది వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి దామచర్ల వారికి పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. ముందుగా గుండాయిపాలెం, ఉలిచి గ్రామాల నందు పర్యటించి రాబోవు ఎలక్షన్స్‌లో మీరం దరు కష్టపడి పనిచేసి ఏక్కువ మెజారిటీ వచ్చేలా పనిచేయాలని నాయకులని, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలవరపు వెంకట రామయ్య, బొద్దులూరి ఆంజనేయులు, రాయపాటి అజయ్, ముప్పవరపు శ్రీను, సింగూతు ఏడుకొండలు, సింగూతు వెంకటే శ్వర్లు, యర్రంనేని నరసింహారావు, చుంచు సింగయ్య, మండల, గ్రామ కమిటీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలినేని పద్ధతి మార్చుకో

### కులాల మధ్య రెచ్చగొట్టే ధోరణి మానుకోవాలి

### మీడియాతో టిడిపి తెలుగు మహిళలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: బాలినేని పద్ధతి మార్చుకో, కులాల మధ్య రెచ్చగొట్టే ధోరణి మార్చుకోవాలని తెలుగు దేశం పార్టీ తెలుగు మహిళలు హెచ్చరించారు. శనివారం ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా తెలుగు మహిళలు ఆర్ల వెంకట రత్నం, రావుల పద్మజ, నాలం నరసమ్మ, షేక్ హాజీమునిషా, నిడమానూరి పావని, పసుపులేటి సునీతా, బీరం అరుణారెడ్డి, పి. దుర్గా మల్లేశ్వరిలు మాట్లాడారు. ఓటమి భయంతోనే ఒంగోలులో ఫ్యాక్షన్ రాజకీయాలకు తెరలేపారన్నారు. కమ్మ కులాన్ని పదే పదే ప్రస్తావిస్తూ కుల రాజకీయాలకు తెరతీశారని దుయ్యబట్టారు. కావాలనే సమతా నగర్, రిమ్స్‌లో టిడిపి శ్రేణులపై వైసిపి గూండాలు దాడులకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే ప్రజల చేతిలో ఓటమి తప్పదని హెచ్చరించారు.



## నా గెలుపునకు సహకరించండి

### పొందూరు కమ్యూనిస్టులను కోరిన ఎమ్మెల్యే స్వామి



ఒంగోలు, మేజర్‌న్యూస్: నా గెలుపుకు సహకరించాలని కొండేపి శాసన సభ్యులు డోల బాలవీరాంజనేయస్వామి సిపిఐ(ఎంఎల్) నాయకులకు విజ్ఞప్తి చేశారు. శనివారం మండల పరిధిలోని పొందూరు గ్రామంలో స్వామి పర్యటించారు. వామపక్ష పార్టీ గ్రామ నేతలు, ప్రకాశం జిల్లా విప్లవ కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకులు, లలితక్క, పొందూరు గ్రామ నాయ కులతో ఆత్మీయ సమావేశమైయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు. రానున్న ఎన్నికల్లో తాను సంపూర్ణ మద్దతు ఇవ్వాలని స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కె. విజయ కుమార్, మాజీ ఎంపిపి సిహెచ్ చంద్రశేఖర్, బెడవాడ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రిని చేసుకుందాం

## - గొల్లపల్లి గ్రామంలో తాటిపర్తి చంద్రశేఖర్ ఎన్నికల ప్రచారం





త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: హరిజన గిరిజన బడుగు బలహీన అట్టడుగు వర్గాల సంక్షేమాన్ని కోరే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసిమరల ముఖ్యమంత్రినీ చేద్దామని ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్‌ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ మండలంలోని గొల్లపల్లి ఇంటింటి ప్రచారంలో ప్రజలను కోరారు. త్రిపురాంతకం మండలం గొల్లపల్లి గ్రామం వైయస్సార్ పార్టీ నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు మాజీ సర్పంచులు గురవయ్య, రాజయ్యలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాచ గొర్ల వెంకట సుశీల పిచ్చయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి తనను పరిచయం చేసుకొని చంద్రశేఖర్ తనకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేయుచున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి గొల్లపల్లి గ్రామ ప్రజలు ఆనంద ఉత్సాహాలతో చంద్రశేఖర్‌కు ఘనస్వాగతం పలికి డప్పులతో నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల సంక్షేమం కోరి కరోనా కష్ట కాలంలో కూడా ప్రజా సంక్షేమాన్ని అమలు చేసి ప్రతి ఒక్కరిని ఆరోగ్యంగా ఆర్థికంగా ఆదుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని అందుకు మరల ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో పార్టీనీ గెలిపించాలని కోరుతూ ఇంటింటికి ప్రచారం చేశారు. మహిళలు కూడా చంద్రశేఖర్‌కి ఎదురేళ్లి కర్పూర హారతులతో నీరాజనాలు పలికి మరల వైఎస్‌ఆర్ పార్టీని గెలిపిస్తామని అన్నారు. పేదవారి సంక్షేమం కోరి ప్రభుత్వం వైయస్సార్ పార్టీ మాత్రమేనని అందుకు ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను పొందిన ప్రతి ఒక్కరు మరువకుండా మరల జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని కోరుతూ ప్రతి ఒక్కరిని చంద్రశేఖర్ కోరారు. చంద్రశేఖర్ వెంట త్రిపురాంతకం ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పోలిరెడ్డి ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి సొసైటీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మండలంలోని మాజీ సర్పంచులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని చంద్రశేఖర్ విజయం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# కూటమితోనే అభివృద్ధి సాధ్యం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతునిపాడు కొత్త సీతారాంపురం గ్రామాల్లో ఇంటింటికి తెలుగుదేశం మన ఊరు మన ఉగ్ర శంఖారావం సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమం శనివారం మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గతంలో కనిగిరి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని మళ్లీ ఒకసారి ఆదరించి గెలిపిస్తే మన సమస్యలను వెంటనే పరిష్కరించటానికి మన లోకల్ ఎమ్మెల్యే మన మండలం మన ఉగ్ర అభివృద్ధి పథంలో నడిపిస్తారని ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటేసి కూటమి ఎమ్మెల్యేఅభ్యర్థి ఉగ్ర నరసింహ రెడ్డిని ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, కస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, కుందూరు నారాయణరెడ్డి, మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, సానికొమ్ము బ్రహ్మారెడ్డి, చావలి చిన్న వెంకటేశ్వర్లు, సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, గాయం కృష్ణారెడ్డి, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, సూరపు రెడ్డి గోపాల్ రెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, మోర శశికాంత్ రెడ్డి, బలసాని కోటయ్య, తాతపూడి బుజ్జి, మాసిపోగు ఎర్రయ్య, పగడాల శ్రీరాములురెడ్డి, కూడలి దశరథ, సుమిత్ర తిరుపతిరెడ్డి, కూరాకు బాల నారాయణ, సుంకిశాల కృపయ్య, కొండపరెడ్డి రమణారెడ్డి, గాయం సుబ్బారెడ్డి, షేక్ సఫీర్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఆకుపాటి వెంకట్రావు, హనుమంతునిపాడు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు తా తిరెడ్డి పిచ్చిరెడ్డి, తాతి రెడ్డి వీరనారాయణరెడ్డి, గంటా హరినాద్ రెడ్డి, ఎక్కంటి పోలిరెడ్డి, గంట ఆదినారాయణ రెడ్డి, కొప్పుల బాల, షేక్ ఖాసిం వలి, షేక్ తిరుపాలు, తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశానికి అండగా బీసీలు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ సెల్ అధ్యక్షులు కూరాకు బాల నారాయణ అధ్యక్షతన జయహో బీసీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన నుంచి బీసీలకు వెన్నెముకగా పనిచేసిందని బీసీలు ఈరోజు నాయకులుగా చలామణి



అవుతున్నారంటే స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు పుణ్యమే అని ఆ పార్టీని నేడు కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రతి ఒక్క బీసీ తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా ఉండి మన నియోజకవర్గంలో మన ఉగ్ర నరసింహారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబు నాయుడుకి గిఫ్ట్‌గా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి బీసీ నాయకులు, మండల నాయకులు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగునాటిక రంగ దినోత్సవం

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ప్రతినెల రెండవ శనివారం సాంస్కృతిక కళా ప్రదర్శనలో భాగంగా స్థానిక ఒంగోలులోని సి.వి.యన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ఆవరణలో గల జిల్లా రంగభూమి కార్యాలయంలో ఘనంగా జరిగాయి.



ముందుగా నటరాజ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. తరువాత ఈ నెలలో మరణించినటువంటి కళాకారులను స్మరించుకునే కార్యక్రమంలో ధూళిపాళ్ళ(రంగస్థల సినీ నటులు) గురించి ప్రముఖ షార్ట్ ఫిలిం రచయిత, నటులు, దర్శకులు వెలనాటి మల్లికార్జున రావు మాట్లాడుతూ శకుని పాత్రకి, దుర్యోధన పాత్రకి ధూళిపాళి పెట్టింది పేరని ఆయన రంగస్థలం మీద సుమారుగా 1000 నాటకాలు ఆడినటువంటి ఘన చరిత్ర ఆయనది అని తెలిపారు. కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని తెలుగు నాటక రంగ దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా తెలుగు నాటకరంగ దినోత్సవాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాకవి మొగిలి దేవ ప్రసాద్, ధేనువకొండ సుబ్బయ్య, జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్, సహకార్యదర్శి ఏల్చూరి అనంతలక్ష్మి, గాయకులు నరసింహం, పౌరాణిక నటులు జి.వెంకటరామయ్య, చిడితోటి బాబురావు, జయరావు, డ్యాన్సర్ ఉషా రాణి పాల్గొన్నారు.



# ఇంటూరి నాగేశ్వరరావుకు మద్దతు తెలిపిన ఇటుక బట్టీల వ్యాపారులు

కందుకూరు, మేజర్‌న్యూస్: హైదరాబాద్ లో స్థిరపడ్డ కందుకూరు నియోజకవర్గానికి చెందిన ఇటుక బట్టీల వ్యాపారులు కందుకూరు నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావుకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. వ్యాపారులంతా నాగేశ్వరరావు ని హైదరాబాద్ లోని దుండిగల్ ప్రాంతానికి ఆహ్వానించి ఘనంగా సత్కరించి, తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వలేటివారిపాలెం మండలంలోని వలేటివారిపాలెం, కూనిపాలెం, రామచంద్రాపురం, పోకూరు శాఖవరం, కలవళ్ల తో పాటు లింగసముద్రం మండలం తిమ్మారెడ్డిపాలెం గ్రామానికి చెందిన పలువురు ముఖ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని ఉద్దేశించి నాగేశ్వరరావు మాట్లాడుతూ, మన రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల కోసం చంద్రబాబు నాయుడు అవసరం ఎంతో ఉందని, మీరంతా హైదరాబాదులో స్థిరపడ్డ వారి మద్దతు కూడగట్టి, తెలుగుదేశం పార్టీకి ఓటు వేసేలా చొరవ తీసుకోవాలని సూచించారు.

# ఒక్కసారి ఇంటూరికి అవకాశమివ్వండి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవ పాడు పంచాయతీ కృష్ణానగర్ ప్రాంతంలో కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వర రావుకు మద్దతుగా శనివారం ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుతోపాటు నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని టిడిపి పార్టీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ఓటర్లకు వివరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు.

# ఎంపి అభ్యర్థి రాయపాటి జగదీష్ విస్తృత ప్రచారం

మార్కాపురం, మేజర్‌న్యూస్: మండలంలో విద్యార్థి యువజన సంఘాల ఉద్యమ నేత ఒంగోలు స్వతంత్ర ఎంపీ అభ్యర్థి రాయపాటి జగదీష్ విస్తృత ప్రచారం విద్యార్థులతో, ఉపాధ్యాయులతో సమావేశములో వ్యాపారవేత్తలు ఎంపీలుగా ఎన్నిక కావడం వల్ల సమైక్యాంధ్ర రాష్ట్రాన్ని కోల్పోయామని ఉమ్మడి రాజధాని హైదరాబాద్ను కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఉమ్మడి రాజధాని హైదరాబాద్ మరో 10 ఏళ్లు కొనసాగించాలి. అమరావతి రాజధాని



అభివృద్ధి చేసేంతవరకు హైదరాబాదులో రావాల్సిన లక్ష కోట్ల రూపాయలు డబ్బులు తీసుకొని వస్తా విద్యార్థులకు రాయపాటి జగదీష్ హైదరాబాదులో ఐటీ కంపెనీలు పరిశ్రమలు పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చెందిన హైదరాబాద్ 2024 జూన్ రెండో తేదీ ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు కోల్పోతారని ఉమ్మడి రాజధాని హక్కులు కోల్పోతే విద్యార్థి యువత తీవ్రమైన అన్యాయాన్ని గురవుతారని ఆర్థిక రంగంలో హైదరాబాద్ లాభాల బాటలోకి వెళ్తుందని హైదరాబాదులో ఉమ్మడి ఆస్తులు లక్ష కోట్ల రూపాయలు నిధులు ఆంధ్రప్రదేశ్‌కి రావాలని ఆంధ్రాలో చదువుకున్న విద్యార్థి యువత ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని సెల్ఫోన్ రోమింగ్ ఛార్జీలు పెరిగితే అని ఒక్క అవకాశం ఇవ్వండి మీ సమస్యల కోసం ఉమ్మడి రాజన్ హైదరాబాద్ కోసం పోరాటం చేస్తా. రాయపాటి జగదీష్ విద్యార్థుల హర్షద్వానాలతో జగదీష్‌కి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డివిజన్ విద్యార్థి యువజన జేఏసీ అధ్యక్షులు పులివేముల కోటేశ్వరరావు, ధనరాజ్, జైపాల్, నాగయ్య, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వృర్థాల వాసనకు స్పృహ తప్పి పడిపోయిన వైద్యశాల కార్మికురాలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల నందు రోజులు తరబడి నిల్వ ఉంచిన వ్యర్థాల నుండి దుర్వాసన కు కార్మికురాలు లలిత తట్టుకోలేక స్పృహ కోల్పోవడం గమనించిన తోటి కార్మికులు వెంటనే ఆమెకు వైద్యుల చేత ప్రథమ చికిత్స అందించారు. ఏ రోజుకి ఆ రోజు తీసుకువెళ్లాల్సిన వ్యర్థాలను నెల రోజులకి 20 రోజులకి తీసుకు వెళ్ళటం వల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటనపై వైద్య శాఖ అధికారులు స్పందించి రోజు వ్యర్థాలను తీసుకువెళ్లే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కార్మికులు వాపోతున్నారు. రోజు ట్రాక్టర్ వస్తే మహా అయితే మూడు నాలుగు వ్యర్థాల సంచులు ఉంటాయి అవి వేయటానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు 20 రోజులకి నెలకి రావడం వల్ల ఆ వ్యర్థాలు కూలిపోయి భయంకరమైన దుర్గంధం ఏర్పడి మా ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని హాస్పిటల్ సిబ్బంది వాపోతున్నారు.

## 15 కుటుంబాలు వైసీపీలో చేరిక



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలుకూరుపాడు గ్రామం తెలుగుదేశం పార్టీ నుంచి 15 కుటుంబాలు ఆ గ్రామ వైసీపీ నాయకుడు చాగంటి ప్రసాద్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఒంగోలు వైయస్సార్ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు సమక్షంలో పార్టీ కండువా కప్పి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ పేర్కొన్నారు.

## మహిళలకు ముగిసిన కుట్టుశిక్షణ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి గ్రామం రాక్ చర్చి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మహిళలకు గత 6 నెలలు ఇస్తున్న ఉచిత కుట్టుశిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి.ఈ సందర్భంగా పాస్టర్ కె.ఎడ్వర్డ్ కుట్టుశిక్షణ పూర్తి చేసుకున్న 10 మంది మహిళలకు రెహబాత్ మినిస్ట్రీస్ ఉయ్యూరు వారి ద్వారా కుట్టు మిషన్ లు ఉచితంగా అందజేసారు.నేర్చుకున్న కుట్టుశిక్షణ ద్వారా ప్రతి మహిళా ఆర్థిక అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎం.కాంతారావు, పాస్టర్లు రత్నరాజు,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరాయకొండ విద్యార్థిని ఇంటర్‌లో రాష్ట్రంలో రెండవ స్థానం



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని మూల గుంటపాడు గ్రామానికి చెందిన విద్యార్థిని ఆలూరు కిరణ్మయికి ఇంటర్మీడియట్‌లో 990 మార్కులు సాధించి రాష్ట్రంలో రెండవ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో మూల గుంటపాడు విద్యార్థిని ఆలూరు కిరణ్మయికి బైపిసిలో 990 మార్కులు వచ్చినవి. విద్యార్థిని విజయవాడలోని శ్రీ గోసలైట్స్ జూనియర్ కాలేజ్‌లో ఇంటర్మీడియేట్ అభ్యసించిది. తండ్రి గిరిబాబు, జిల్లా ప్రభుత్వ పాఠ్య పుస్తక గోదాములో సీనియర్ అసిస్టెంట్‌గా బైపీసీ విభాగంలో రాష్ట్రంలో రెండవ స్థానం సాధించడంతో తల్లిదండ్రులు విజయశాంతి, గిరిబాబు విద్యార్థిని అభినందించారు. వారితో పాటు కళాశాల యాజమాన్యం కూడా విద్యార్థిని అభినందించారు.

# సంక్షేమ పథకాలు అందాలంటే జగన్ ముఖ్యమంత్రి కావాలి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరగాలంటే ముఖ్య మంత్రిగా జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోకి రావాలని బాపట్ల ఎంపీ నందిగామ సురేష్ తెలియజేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని చావలి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. రానున్న రోజుల్లోప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరగాలంటే తిరిగి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ అధికారంలోకి రావాలని గుర్తుచేశారు.ఎమ్మెల్యే అభ్యర్థి వరి కూటి అశోక్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు,రెండు కళ్ళుగా జగన్మోహన్ రెడ్డి పాలన సాగి స్తున్నారని,పథకాలను చంద్రబాబు రద్దు చేస్తారని వివరించారు.ప్రజలందరూ జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా అశోక్ బాబు ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు.ఆయనతోపాటు జడ్పిటిసి గాజుల హేమలత,ఎంపీపీ యల్లమాటి మోహన రావు,పి ఎస్ సి ఎస్ అధ్యక్షులు గాజులు భాను ప్రకాష్, గోపాలం రాము,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ గాజుల మోహన్,టెస్ట్ బోర్డ్ చైర్మన్ గోపాలం శ్రీనివాసరావు,పార్టీ నాయకులు దాది సుబ్బారావు, బొల్లిముంత ఏడుకొండలు,డేవిడ్ విజయకుమార్,దాసరి ముత్తయ్య,గాజుల చినబాబు,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సోమరౌతు శివ నాగేశ్వరరావు,గాజుల వెంకట కృష్ణారావు, సోమరౌతు వెంకటసుబ్బయ్య,దాసరి బుల్లికోట య్య,గోపిశెట్టి పాములు తదితరులు ఉన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి స్వామి తిరునాళ్ళ మహోత్సవం



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం ఓలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ళ మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.బాపట్ల జిల్లా లోని పలు గ్రామాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కలు తీర్చుకున్నారు.మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధనరెడ్డి ,గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి, ఎంపీటీసీ పద్మావతి ,బాపట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ డి.సీతారామిరెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు మహన్నదానం నిర్వహించారు. ఆరాధానోత్సవాలలో భాగంగా జెండా బండ్లు ఊరేగింపు, బ్రహ్మంగారి నాటకం ,కోలాటం,డప్పు విన్యాసాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలు వెలుగులు విరజిమ్మాయి.కర్లపాలెం చేపల మార్కెట్ నుంచి ఆలయం వరకు బొమ్మల స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.ఎస్ ఐ జనార్దన్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసికోకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## భక్తులకు మజ్జిగ పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మం డలం ఎట్రావారిపాలెం లోని వీరబ్రహ్మే ంద్రస్వామి ఆరాధానోత్సవాలు సందర్భం గా కర్లపాలెం వాసవి క్లబ్ ,క్వీన్స్ క్లబ్ ,కిరాణా మార్చంట్స్ ఆధ్వర్యంలో పెద్ద బాయి ఫోటో స్టాట్ వద్ద భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మం లో తునుగుంట్ల సుబ్బారావు, తను గుంట్ల లలిత బాబు ,తునుగుంట్ల శ్రీనివాస రావు, తునుగుం ట్ల జగన్ ,బి.కిషోర్ ,తు ను ఓగుంట్ల లక్ష్మణ్ ,క్వీన్ క్లబ్ నాళం అనిత ,అనూష ,వసుంధర పాల్గొన్నారు.

## విప్లవోద్యమ ప్రతీక కామ్రేడ్ పైలాకి విప్లవ జోహార్లు



ఒంగోలు, మేజర్‌న్యూస్: కమ్యూనిస్టు విలువలకు త్యాగానికి, ఆదర్శాలకు నిలువెత్తు రూపం కామ్రేడ్ పైల వాసుదేవరావు జీవితమని, ఆయనను అనుసరించటమే విప్లవకారులు కర్తవ్యంగా తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మాజీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పైలా వాసుదేవరావు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు గార్ల వర్ధంతి సందర్భంగా వారికి నివాళులర్పించే కార్యక్రమం శనివారం నాడు ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవనంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతం, ఆచరణ పట్ల ఎక్కడ వెనుతిరగకుండా విప్లవమే జీవితంగా పైలా ముందుకెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రకాశం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సి.ఎస్.సాగర్, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు చొప్పర జాలన్న, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, పివైఎల్ జిల్లా అధ్యక్షు కార్యదర్శులు రామ్మోహన్ రెడ్డి, నాగరాజు, ప్రగశీల మహిళా సంఘం నాయకుల పద్మ, లలిత, పిడిఎస్‌యు నాయకులు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడులో అక్రమంగా మద్యం అమ్ముతున్న దార్ల అరవింద్ కుమార్ అనే వ్యక్తిని ఎస్ఐ ఏ.బాజిరెడ్డి శనివారం అదుపులోకి తీసుకొని అతని వద్ద నున్న 28 మద్యం సీసాలను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశారు.

## అభివృద్ధి కావాలంటే ఆనందబాబు ను గెలిపించండి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ అభివృద్ధి కావాలంటే మాజీ మంత్రి నక్కా ఆనంద బాబును గెలిపించాలని వేమూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నక్కా ఆనంద బాబు తనయుడు డాక్టర్ నక్కా అఖిలేష్ విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని బూతుమల్లి గ్రామంలో ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆనంద బాబు హయాములో జరిగిన అభివృద్ధి తప్ప గత ఐదేళ్ల పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు.వేమూరు నియోజకవర్గ అభివృద్ధికి,ప్రజల శ్రేయస్సుకు నిరంతరం శ్రమి ంచే వ్యక్తి ఆనందబాబు అని రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బూతుమల్లి గ్రామ ప్రజలు డాక్టర్ నక్కా అఖిలేష్ కు ఘన స్వాగతం పలికారు, ఆయనతోపాటు కన్నెగంటి ప్రసాద్, తుమ్మల మదన మోహనరావు, కేశవరావు,భాను,అశోక్ పార్టీ కార్య కర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# యానాదుల రాజకీయ గుర్తింపు తెలుగు దేశం పార్టీ తోనే సాధ్యం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలంలోని మహాత్మా జీ పురంలో యానాది హక్కుల పోరాట సమితి కార్యాలయంలో ప్రత్యేక సమావేశంను అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మైదాన ప్రాంతంలో నివసించే యానాదులు 10 లక్షల జనాభా కలిగినప్పుడికి వైఎస్సార్ సీపీ పార్టీ కి ఓటు వేసి, గత ఎలక్షన్లలో సిఎం జగన్ గారిని ముఖ్య మంత్రి చేసినప్పటికి, బాపట్ల పాద యాత్రలో ఆయన ఇచ్చిన హామీలైన, యానాది కార్పొరేషన్, ఎమ్మెల్సీ, ఇతర నామినేటెడ్ పదవులలో కూడా యానాదులకు ఇవ్వకపోగా, ఏలాంటి లోనులు వారికి ఇవ్వలేదని ఆయన తెలిపారు. యానాదులు రాజకీయ అనాథులు గా చూసినారు. 2019 లో కందుకూరు పబ్లిక్ మీటింగ్ లో నారా చంద్రబాబు నాయుడు మరలా ఇప్పటికి కూడా అనేక సందర్భాలలో అనేక చోట్ల యానాది కార్పొరేషన్ ఇచ్చి, 90% సబ్సిడీతో 5 లక్షల వరకు రుణాలు, 2 సెంట్ల స్థలం లో ఇళ్ళు నిర్మించి ఇస్తామని హామి ఇస్తామని చెప్పినప్పుడికి, ప్రస్తుత సిఎం జగన్మోహన్ రెడ్డి ఎప్పుడైనా, ఎక్కడైనా యానాదుల గురించి మాట్లాడం గాని, యానాదులు, వైఎస్సార్ సీపీ పార్టీ యానాది నాయకులకు ఎప్పుడైనా కలసి మాట్లాడి, యానాది కార్పొరేషన్,ఎమ్మెల్సీ ఇస్తామని ఇప్పటికైనా అయినా బస్సు యాత్ర చేస్తున్నపుడు ఎందుకు చెప్పటం లేదని ఆయన అన్నారు. యానాది నాయకులు ఎందుకు చెప్పించలేకపోతున్నారని అన్నారు. యానాదులను గుర్తించని వైఎస్సార్ సీపీ పార్టీకి నియోజకవర్గాలలో యానాదుల ఆత్మీయ కలయిక ఏర్పాట్లు ఎందుకు? కాబట్టి, యానాది ప్రజలు ఇప్పటికైనా కళ్లు తెరిచి, యానాదులను గుర్తించి, వారి అభివృద్ధి, ఆర్థిక పరమైన లోనులు, ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు ఇవ్వగల ఏకైక పార్టీ - తెలుగు దేశం పార్టీ. ఈ పార్టీకి మిత్ర పక్షాలైన బిజెపి, జనసేనాల కూటమైన ఎన్ డి ఏ బలపరిచిన ఎం ఎల్ ఏ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ కి, ఎంపీ అభ్యర్థి వెంకట కృష్ణ ప్రసాద్ లను మన యానాది సోదరులు ఓటు వేసి గెలిపిస్తే నారా చంద్రబాబు నాయుడు ని సిఎం గెలిపించుకుని, యానాదుల చిరు కాల కోరిక యానాది కార్పొరేషన్ ను ఏర్పాటు చేసు కుందామని, యానాదు ల రాజకీయ గుర్తింపు తెలుగు దేశం పార్టీ తోనే సాధ్యమని యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షు లు తిరువీధుల శంకర్ ప్రసాద్ కోరారు.

## కాంగ్రెస్ ఓబీసీ సమన్వయకర్తగా రమణయ్య యాదవ్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సమన్వయకర్తగా మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ ఏకునాంపురం గ్రామానికి చెందిన ఏనుముల రమణయ్య యాదవ్‌ను నియమిస్తూ అఖిలభారత కాంగెస్ ఓబీసీ విభాగం చైర్మన్ అజయ్ సింగ్ యాదవ్ ప్రకటించారు. గురువారం నియామక పత్రాన్ని అందజేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కష్టపడాలని రాష్ట్రంలో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ విధానాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకువెళ్లి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. ఈ సందర్భంగా ఓబీసీ కోఆర్డినేటరుగా నియమితులైన రమణయ్యయాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓబీసీ కోఆర్డినేటరుగా నియమించిన కాంగ్రెస్ అధిష్టానం పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు.

## 17న సామాజిక సేవామూర్తులకు సన్మానం

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని వేలమూరిపాడు గ్రామంలో రామాలయం వద్ద ఈనెల 17వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా సామాజిక సేవామూర్తులకు సన్మాన సభ కార్యక్రమం జరుగుతుందని మా ఊరు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బబ్బూరి శ్రీనివాసరావు తెలిపారు. మా ఊరు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ రంగాలలో రాజకీయాలకు అతీతంగా సామాజిక సేవ చేస్తున్న 16 మంది ని గుర్తించి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది సామాజిక సేవలో పాల్గొనే విధంగా కృషి చేయాలనీ కమిటీ పిలుపునిచ్చిందన్నారు. సమాజ సేవ చేసే ప్రతి ఒక్కరిని గౌరవించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని వారు పేర్కొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా జరుగుతున్న సన్మాన సభతో పాటు ఒంగోలుకు చెందిన ప్రముఖ చందు డాన్స్ అకాడమీ వారిచే భరతనాట్య ప్రదర్శన ఏర్పాటు చేయడమైనదన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఐక్యంగా పనిచేసి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, అన్నా రాంబాబుని గెలిపించుకుందాం

### - వైసీపీ మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్



మార్కాపురం, మేజర్‌న్యూస్: పార్టీ నేతలంతా కలసి ప్రకాశం ఎంపీగా బరిలో దిగుతున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యేగా పోటీచేయనున్న అన్నా రాంబాబుని గెలిపించుకొందామని వైసీపీ మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పిలుపునిచ్చారు. ప్రకాశం ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కాపురం అసెంబ్లీ వైసీపీ అభ్యర్థిగా అన్నా రాంబాబు ఎంపిక కావడం నియోజకవర్గ ప్రజలకు శుభసూచికం అని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2019లో వైసీపీ అభ్యర్థులను ఎలా అందరూ ఐక్యంగా గెలిపించుకొన్నామో అలాగే ఈసారి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, అన్నా రాంబాబుని కూడా గెలిపించుకోవాలన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న జంగె వెంకట్ రెడ్డిని నాడు 2019లో కాదని మరో అభ్యర్థికి అవకాశమిచ్చినా జంకె వెంకట రెడ్డి మాత్రం పార్టీ కోసం వైసీపీ అభ్యర్థి విజయానికి పాటుపడ్డారని తెలిపారు. అలా చేసినపుడే సీఎం జగన్ చెప్పినట్లు వైనాట్ 175 నినాదం నిజమవుతుందన్నారు. సీఎం జగన్ పిలుపును నిజం చేసేందుకు ఈ సారి ఎన్నికల్లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, అన్నా రాంబాబుని పార్టీలోని నేతలంతా ఐక్యంగా గెలిపించుకోవాల్సిన అవరముందన్నారు. ముస్లిం మైనార్టీలతోపాటు అన్ని వర్గాల మద్దతు ఉన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, అన్నా రాంబాబుల విజయాన్ని ఎవరూ ఆపలేరని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పేర్కొన్నారు.

## ఆటోమేటా ఆన్ ఇన్ఫినిట్ సీక్వెన్సెస్ అండ్ ట్యూరింగ్ మెషీన్స్‌పై అవగాహన



ఒంగోలు, మేజర్‌న్యూస్: క్విస్‌లో కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్, డేటా సైన్స్ విభాగం రెండవ సంవత్సరం విద్యార్థుల కోసం "ఆటోమేటా ఆన్ ఇన్ఫినిట్ సీక్వెన్సెస్ అండ్ ట్యూరింగ్ మెషీన్స్" అనే అంశంపై గెస్ట్ లెక్చర్‌ను నిర్వహించింది. డా.కృష్ణ శివ ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎస్ఆర్‌యం యూనివర్సిటీ 'ఆటోమేటా ఆన్ ఇన్ఫినిట్ సీక్వెన్సెస్ అండ్ ట్యూరింగ్ మెషీన్స్'పై తన ఉపన్యాసాన్ని అందించారు. ట్యూరింగ్ యంత్రాలు ఎలా పనిచేస్తాయో ఉదాహరణలతో వివరించాడు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ నిడమానూరి కళ్యాణ్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీ హనుమంతరావు, విభాగాధిపతి డాక్టర్ డి.బుజ్జిబాబు, కో-కన్వీనర్ నిడమానూరి శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు.

# దళితులారా మేల్కొండి...చంద్రబాబును గెలిపించండి







టంగుటూరు, మేజర్‌న్యూస్: దళితులందరూ మేల్కొని రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైకాపాను ఓడించి చంద్రబాబును గెలిపించాలని కొండపి ఎమ్మెల్యే డా.డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, మండల టిడిపి అధ్యక్షులు కే.విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ అరుంధతి నగర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి మూడో రోజు టంగుటూరులోని అరుంధతి నగర్‌లో ఇంటింటికి తిరిగి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ, పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కొండపి ఎమ్మెల్యే డా.డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, మండల టిడిపి అధ్యక్షులు కే.విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ అరుంధతి నగర్ ప్రజలతో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు మాదిగ సామాజివర్గానికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. అలాగే డప్పుకళాకారులకు,చర్మకారులకు పెన్షన్ అందించి, వారికి అవసరమైన సామాగ్రి కొనుకొనుటకు రుణాలు అందజేశారని తెలిపారు. దళిత వాడల అభివృద్ధి కొరకు అంతర్గత రోడ్లు నిర్మించి అభివృద్ధి పరిచారని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా రుణాలను అందజేశారని తెలిపారు. దళిత సామాజిక వర్గాల వారిని రాజకీయంగా అభివృద్ధి చేసి వారిని ఉన్నత స్థానానికి తీసుకెళ్లిన ఘనత చంద్రబాబుకి దక్కిందన్నారు. మరల అలాంటి పూర్వ వైభవం దళితులకు రావాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికలలో కొండేపి ఎమ్మెల్యేగా డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యులుగా మాగుంట శ్రీనివాసుల రెడ్డిని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అరుంధతి నగర్ ప్రజలకు కామని విజయకుమార్, మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ మద్దిరాల మమత, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.భానుచందర్, పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## వర్షాయాదవ్ 435 మార్కులతో రాష్ట్రంలో థర్డ్ ర్యాంకు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరులో ఉద్యోగం చేసిన వాస్తవ్యులు బేస్తవారిపేట మండలం గెలిచేరుకుల గ్రామ నన్నేబోయిన లక్ష్మయ్య మనవరాలు నన్నేబైన వర్షా యాదవ్ శ్రీ చైతన్య కళాశాల గోశాల క్యాంపస్ నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి నందు 440 మార్కులకు గాను 435 మార్కులు వచ్చి రాష్ట్రంలో థర్డ్ ర్యాంకు వచ్చింది. కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. వచ్చినందుకు అమ్మాయిని శ్రీ చైతన్య కళాశాల డీజీఎం కత్తి నాగేశ్వరరావు తెలిపారు.

## ఉపాధి హామీ పనులు ఆకస్మిక తనిఖీ

### - డ్వామా పిడి అర్జున్ రావు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడు గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం జరుగుతున్న పనులను ప్రాజెక్టు డైరెక్టర్ ద్వామపిడి అర్జున్ రావు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ వేసవికాలంలో ఎండలు ఎక్కువగా ఉన్నాయి. ఉదయాన్నే వచ్చి కొలతల ప్రకారము పనులు చేసుకోవాలని పథకం పనులు ఎలా చేయాలో కూలీలకు ఉదయాన్నే వచ్చి కొలతల ప్రకారం పనులు తెలియజేసి మాస్టర్ వెరిఫికేషన్ చేశారు. ఉపాధి హామీ సిబ్బందికి ఇచ్చిన టార్గెట్ ప్రకారము పనులు చేయాలి విధుల పట్లనిర్లక్ష్యం వహిస్తే అధికారులకు పై తగిన చర్యలు తీసుకుంటారని హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జునరావు, ఎపిడి భాస్కరరావు, ఎపిఓ కొండయ్య, ఇసి టిఎ అసిస్టెంట్లు, ఫీల్ ఆఫీసర్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## మాగుంటరాఘవరెడ్డి, విగ్నేష్ రెడ్డి లకు ఘన స్వాగతం పలికిన య ర్రం రెడ్డి



పొదిలి ,మేజర్ న్యూస్.: ఒంగోలు టిడిపి ఎంపీ అభ్యర్థి మా గుంట శ్రీనివాస్ రెడ్డి తనయుడు రాఘవరెడ్డి, మార్కాపురం టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి తనయుడు రెడ్డిలకు టిడిపి ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి శనివారం ఘన స్వాగతం పలికారు. సాలువలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. వీరితో పాటు టిడిపి నాయకులు ఉలవ గోపి, చెజ వెంకటేశ్వర్లు పలువురు నాయకులు టిడిపి కార్యకర్తలు ఉన్నారు.

## మాగుంట రాఘవరెడ్డి, కందుల ప్రచారం

కొనకనమిట్ల, మేజర్ న్యూస్ :కొనకనమిట్ల మండలం అంబాపురం, వాగు మడుగు గ్రామాలలో శనివారం ఒంగోలు వై కా పా ఎంపీ అభ్యర్థి మా గుంట శ్రీనివాసరెడ్డి తనయుడు రాఘవరెడ్డి, మార్కాపురం టిడిపి ఎమ్మెల్యే



అభ్యర్థి కందుల నారాయణరెడ్డి లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యకర్తలు నాయకులు కలుసుకొని తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. తొలుత ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఎదురేగి స్వాగత పలికారు. నిమ్మకాయలతో తయారు చేసిన గజమాలతో తొలుత వారికి స్వాగతం పలికారు .సాలువల కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి గెలిస్తే మార్కాపురం జిల్లా, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం జరుగుతుందనిపేర్కొన్నారు. ఈ కా ర్య క్ర మం లో య ువా త్ నాయకులు కందుల విఘ్నేస్ రెడ్డి ,మండల టిడిపి కన్వీనర్ మోరాబోయిన బాబురావు, మాజీమండల కన్వీనర్లు సప్పిడి రామలింగయ్య,తాతి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కె నరసింహారావు, నాయకులు కుందూరు కాశిరెడ్డి, పెరికి సుఖదేవ్, కాటమరాజు, ఏ రోశయ్య, భయ్యా నాగేశ్వరావు, కదం ప్రసాద్, మేడికొండ బాల కోటయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాగుంటరాఘవరెడ్డి, విగ్నేష్ రెడ్డి లకు ఘన స్వాగతం పలికిన య ర్రం రెడ్డి



పొదిలి ,మేజర్ న్యూస్: ఒంగోలు టిడిపి ఎంపీ అభ్యర్థి మా గుంట శ్రీనివాస్ రెడ్డి తనయుడు రాఘవరెడ్డి, మార్కాపురం టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి తనయుడు విగ్నేష్ రెడ్డిలకు టిడిపి ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి మల్లవరం గ్రామంలో శనివారం ఘన స్వాగతం పలికారు. సాలువలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. వీరితో పాటు టిడిపి నాయకులు ఉలవ గోపి, చెజ వెంకటేశ్వర్లు పలువురు నాయకులు టిడిపి కార్యకర్తలు ఉన్నారు.

# 16న జయహెూ బీసీ సదస్సు



దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దర్శిలో జరిగిన ప్రెస్ మీట్ సమావేశంలో ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ దర్శి ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డా.గొట్టిపాటి లక్ష్మి, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి నగర్ పంచాయతీ మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఈనెల 16న సాయంత్రం 4గంటలకి జయహెూ బిసి సదస్ దర్శి నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేయటం జరిగినది. ఈ బిసి సదస్ కార్యక్రమానికి నియోజకవర్గం బిసి సోదరులు అందరు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు.

**నియోజకవర్గ స్థాయి బీసీ గర్జనకు పిలుపు.......**

తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచే బీసీలకు పెద్ద పీట వేసి బీసీల పార్టీగా ఎదిగిన పార్టీ మన టీడీపి. అందుకే టీడీపి అంటే బీసీల పార్టీ. బీసీలంటే తెలుగుదేశం పార్టీ. టీడీపి ఆరంభం నుంచే పదవుల కేటాయింపు తో సహా వారికే పార్టీ లో పెద్ద పీట వేసింది. బీసీలలో కేంద్ర మంత్రులు, అసెంబ్లీలో నాలుగో వంతు శాసనసభ్యులు,స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తెలుగుదేశం ద్వారానే సాధ్యమైందని అందరికీ తెలుసు. ఆనాడు ఎన్టీఆర్ బీసీలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చారు. ఆ తరువాత చంద్రబాబు నాయుడు దానికి కొనసాగింపుగా ఎంతోమంది బీసీ నాయకులను పార్టీలో అగ్రస్థానంలో కూర్చోబెట్టారు. ఆనాడు ఎర్రంనాయుడు కేంద్ర మంత్రిగా కేంద్రంలో చక్రం తిప్పారు. ఈనాడు అచ్చం నాయుడు రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు. అలాగే రామ్మోహన్ నాయుడు కూడా ప్రస్తుతం పార్లమెంటు సభ్యునిగా ఉన్నారు. అయ్యన్నపాత్రుడు యనమల రామకృష్ణుడు, కొల్లు రవీంద్ర,అలాగే మహిళల్లో కిమిడి మృణాళిని, పంచుమర్తి అనురాధ ఇలా చెప్పుకుంటూ పోతే అనేకమంది బీసీ నాయకులను తయారుచేసిన తెలుగు దేశం పార్టీ ఒక బీసీల విశ్వావిద్యాలయం గా చెప్పవచ్చు. అసలు బీసీలు అంటే తెలుగుదేశం. తెలుగుదేశం అంటే బీసీలు అనేది అందరికీ తెలిసిన విషయమే. అయితే బీసీల ఓట్లను దండుకునేందుకు బీసీల మధ్య కులాల కుంపట్లు రేపుతూ ఒక్కసారి అధికారం అంటూ జగన్ ప్రభుత్వం, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి షాడో ముఖ్యమంత్రి వద్ద ఊడిగం చేయించారని అనేకమంది వైసీపీ బీసీ నేతల వాపోతున్నారు. ఆ పార్టీ వద్దు మహాప్రభో అంటూ బయటికి వస్తున్నారు. ఉదాహరణకు ఎమ్మెల్సీగా ఉన్న గురజాలకు చెందిన జంగా కృష్ణమూర్తి వైసీపీకి రాజీనామా చేసి అక్కడ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి తనపై ఎలా పెత్తనం చేశాడో సవివరంగా చెప్పాడు. ఇక ఏకంగా మంత్రి పదవిలో ఉన్న బీసీ మంత్రి గుమ్మనూరు జయరాం ఆ పార్టీలో ఒక కులం ఆధిపత్యం, జగన్ నియంతృత్వ పోకడలే తప్ప బీసీలకు రాజ్యాధికారం అన్నది కేవలం మాటలకు మాత్రమే పరిమితమని ఆయన బహిరంగంగానే ఆరోపించారు. అందుకే ఆ పార్టీని వీడి బీసీల పార్టీలో చేరారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా బీసీ కార్పొరేషన్ల పేరుతో పదవులు ఇచ్చామని చెప్పుకోవడం తప్ప ఆ కార్పొరేషన్లకు కనీసం నిధులు లేవు. పేరుకు కార్పొరేషన్ చైర్మన్లు, పెత్తనం మాత్రం జగన్ రెడ్డి వర్గానిదేనని బహిరంగంగా ఆ పార్టీ వారే విమర్శలు చేస్తున్నారు. ఇలా బీసీలకు ద్రోహం చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు తిరిగి బీసీలందరు ఏకమై తెలుగుదేశాన్ని గెలిపించుకోవాలి. అందుకే తిరిగి తమ బీసీ పార్టీ అయిన తెలుగుదేశమే కావాలంటూ అన్ని నియోజకవర్గాల్లో ఏకతాటిపైకి బీసీలు వస్తున్నారు. మన దర్శి నియోజకవర్గంలో కూడా బీసీలంతా ఏకమై మద్దతు తెలుపుతున్నారు. యాదవులు వడ్డెరలు ఇతర బీసీ కులాల అందరూ తమ వద్దకు వచ్చి గతంలో పొరపాటు చేసాం,జగన్ రెడ్డికి అధికారం ఇచ్చాం,తిరిగి తెలుగుదేశం కావాలి అది మా ప్రభుత్వం అంటూ మద్దతు తెలుపుతున్నారు. అందుకే బీసీలను ఏకతా టిపై తెచ్చేందుకు దర్శి నియోజకవర్గంలో జరిగే బీసీ గర్జనకు అందరూ తరలి రావాలని కోరుతున్నాము. ఇందుకు ప్రతి బీసీ ఏకమై విజయవంతం చేయాలని పేరుపేరునా విజ్ఞప్తి చేస్తున్నాను.ఇప్పటికే బీసీల అభ్యు న్నతే లక్ష్యంగా బీసీ డిక్లరేషన్ తీసుకొచ్చి బీసీ లకు అనే క సంక్షేమ పథకాలు ప్రకటించిన మన టీడీపి అధి కారంలోకి రాగానే రాష్ట్ర శాసనసభలో బీసీలకు 33% రిజర్వేషన్లు కల్పించే బిల్లు ఆమోదం పొందించి కేం ద్రప్రభుత్వ ఆమోదానికి పంపబడుతుంది.అలాగే అన్ని స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని టీడీపి ప్రకటించింది. బీసీలకు జనాభా ప్రాతిపదికన కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేస్తామని టీడీపీ తెలిపింది. బీసీ డిక్లరేషన్‌లో బీసీలకు స్వయం ఉపాధి కోసం రూ.10 వేల కోట్లు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

**బీసీ డిక్లరేషన్లో 10 మెయిన్ పథకాలు....**

బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు పెన్షన్ నెలకు రూ.4వేలుకి పెంపు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం, సామాజిక న్యాయ పరిశీలన కమిటీ ఏర్పాటు చేసి బీసీల హక్కులు కాపాడేలా చర్యలు, బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో లక్షన్నర కోట్లు ఖర్చు పెట్టాలని నిర్ణయం, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు గతంలో మాదిరిగా 34 శాతానికి పెంపు, బీసీల ఆర్థిక అభివృద్ధి ఉపాధికి ప్రోత్సాహకాలు పునరుద్ధరణ చట్టపరంగా కులగణన నిర్వహణ, చంద్రన్న బీమాను పదిలక్షలతో పునరుద్ధరణ, పెళ్ళికానుకలు లక్షకు పెంపు, శాశ్వత కుల ధృవీకరణ పత్రాలు అందజేత, విద్యా పథకాలు అన్ని పునరుద్ధరణ, బీసీ భవనాలు కమ్యూనిటీ హాల్లో నిర్మాణాలను ఏడాదిలో పూర్తి, ఇలా బీసీలకు అన్నివిధాలా అత్యంత ప్రాధన్యత ఇస్తూ బీసీలకు రాజ్యాధికారం టీడీపితోనే సాధ్యమని, గత ఐదేళ్ల జగన్ పాలన చూసాక బీసీలందరు తెలుసు కొని తెలుగు దేశం పార్టీ పైనే పూర్తి విశ్వాసంతో మొగ్గు చూపుతున్నారు.

## సాగర్ కాలవపై పోలీసు బందోబస్తుకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్

బాపట్ల,మేజర్‌న్యూస్: తాగునీటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. సాగర్ నీటి విడుదల, విద్యుత్ సరఫరా, ఉపాధి హామీ పథకం అమలు తీరుపై జిల్లా, మండల స్థాయి అధికారులతో శనివారం ఆయన బాపట్ల నుంచి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.పశ్చిమ కృష్ణా డెల్టా, సాగర్ కాల్వల ద్వారా ఈనెల 17వ తేది వరకు తాగునీరు విడుదలవుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన తాగునీటి చెరువులన్నిటిని నూరు శాతం నింపాలన్నారు. ముందుగా కాల్వల గుర్తించిన తాగునీటి చెరువులన్ని పూర్తిగా నింపాలని బాపట్లకు నీరు విడుదల చేసినట్లు వివరించారు. తాగునీటి పైపులైన్లు, చెరువుల లీక్ లను పూర్తిగా అరికట్టాలన్నారు. ప్రజల తాగునీటి అవసరాల కోసం విడుదల చేసిన నీటిని పంట పొలాలు, చేపల చెరువులకు దారిమళ్లించకుండా అధికారులు పర్యవేక్షిం చాలన్నారు. సాగర్ కాల్వలపై పోలీసులు గస్తీ తిరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ వకుల్ జిందాల్ ను కలెక్టర్ ఆదేశించారు. జల వనరులను సంరక్షించుకోవడానికి మండల స్థాయిలో రెవెన్యూ, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, పంచాయతీశాఖలతో ప్రత్యేక టీములు నియమించామన్నారు. గ్రామస్థాయిలో ఏర్పాటుచేసిన టీమ్ లో వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, పోలీసులు ఉన్నారన్నారు. పైపులు, మోటార్లు వినియోగించకుండా టీమ్ లు కాల్వల గట్లపై పహారా కాయాలన్నారు. మండల, గ్రామ స్థాయిలో నియమించిన టీములన్ని సమర్థంగా పని చేసినప్పుడే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. గుండ్లకమ్మకు నీరు విడుదల చేస్తామన్నారు.ఉపాధి హామీ పనులు విరివిగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు 40 వేల మంది కూలీలకు పనులు కల్పించాలని లక్ష్యం కాగా ఆ మేరకు నిరుపేదలకు ఉపాధి కల్పించాలన్నారు. కనీసం రూ.300లకు కూలి తగ్గకుండా చూడాలన్నారు. పనిచేసిన కూలీలకు సకాలంలో నగదు చెల్లింపులు ఉండాలన్నారు. అన్ని గ్రామపంచాయతీలలో ఉపాధి పనులు చేపట్టాలన్నారు. యద్దనపూడి, చుండూరు, సంతమాగులూ రు, చెరుకుపల్లి, చినగంజాం మండలాలలో పురోగతి లేకపోవడంపై సంబంధిత ఎంపీడీవోలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చూడాలన్నారు. సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జల వనరుల శాఖ,ఆర్డబ్ల్యూఎస్, పంచాయితీ,పోలీస్ శాఖ అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## నాడు-నేడు రెండవ దశ పనులు వేగవంతం పట్ల సంతృప్తి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యారంగంలో వినూత్నమైన మార్పులు తీసుకురావడంలో భాగంగా పాఠశాలలను అభివృద్ధి చేయుటకు ప్రత్యేకంగా రూపొందించిన పథకం నాడు నేడు రెండవ దశ పనులు కొత్తపట్నంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేగవంతంగా జరుగుతున్న పట్ల నాడు-నేడు ఏఈ రామ్మోహన్ రావు సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పనుల పనితీరును పరిశీలించారు. ఈ నెల 24వ తేదీ లోపు మిగిలిన నాడు నేడు పనులు శరవేగంగా పూర్తి చేయాలని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎం శ్రీదేవికి పలు సూచనలు ఇచ్చారు. గతంలో ప్రధానోపాధ్యాయులు చేసిన పొరపాట్లు పునరావృతం కాకుండా ఎప్పటికప్పుడు నగదును చెక్కుల రూపంలోనూ కూలీలకు ఇచ్చి బిల్లులను ఓచర్లను వెంటనే అప్లోడ్ చేయాలని అన్నారు. ప్లాస్టింగుకు నెల్లూరు ఇసుక బాగుంటుందని అనడంతో ఆయన ఆదేశాల మేరకు ప్రధానోపాధ్యాయురాలు నెల్లూరు ఇసుకను పని నిమిత్తం తోలించడం జరిగింది. ఎప్పటికప్పుడు పనుల గురించి విద్యా కమిటీలో తీర్మానం చేయించుకొని పనులు ప్రారంభించాలని తెలిపారు. ఆయనతోపాటు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీదేవి, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, బేల్దారి మేస్త్రి రాము, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంలోని ప్రజాస్వామిక, లౌకిక, ఆదేశిక సూత్రాల పరిరక్షణకు ప్రజల ముందుకు రావాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంబేద్కర్ జయంతి, కారల్ మార్క్స్,భగత్ సింగ్, చండ్రా రాజేశ్వరరావుల వర్ధంతి సభలు శాస్త్రీయ, సామ్యవాద అధ్యయన వేదిక ఒంగోలు వారి ఆధ్వర్యంలో శనివారం ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్ లో వేదిక కన్వీనర్ ఎం. వెంకయ్య అధ్యక్షతన సభ, చర్చా వేదిక నిర్వహించారు. ఈ సభలో 'భారత రాజ్యాంగ పరిరక్షణ నేటి భారతదేశం'అనే అంశంపై వేణుగోపాల్ సభను ప్రారంభిస్తూ రాజ్యాంగంలో ప్రజా అనుకూల, ప్రజా వ్యతిరేక అంశాలు ఉన్నాయని పాలకులు తమకు అనుకూలంగా అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడానికి ప్రజాస్వామిక ఉద్యమాలను అణిచివేయడానికి రాజ్యాంగంలో ఉన్న బలహీనతలను పాలకులు ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. స్వేచ్ఛ సమానత్వం సర్వభౌమాధికారం లక్ష్యాలను రాజ్యాంగం నిర్దేశించిందని వాటిని సక్రమంగా అమలు జరగడం లేదని,ప్రజాస్వామిక ఉద్యమకారులను విచారణ లేకుండా సంవత్సరాల తరబడి జైలలోనిర్బంధిస్తున్నారని వేణుగోపాల్ విమర్శించారు. ప్రోగ్రెసివ్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిరెడ్డి హనుమంత రెడ్డి మాట్లాడుతూ చండ్రా రాజేశ్వరరావు ఆదర్శనీయుడని నిత్యం పేద అట్టడుగు బడుగు వర్గాల ప్రజలు ఎదుర్కొన్న సమస్యలపై పోరాటం సాగించాడని అందుకే ఆయన నేటి తరానికి ఆదర్శనీయుడని అన్నారు. భారత పార్లమెంటరీ వ్యవస్థను, మతోన్మాదుల కుట్రలను గురించి హనుమంత రెడ్డి గారు వివరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు, వామపక్ష అభిమానులు పాలు రంగాల ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పలు అంశాల పై చర్చలు జరిపారు.

